జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 24 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 170 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799


పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తదియ - 17:30:46 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 27:26:18 వరకు కరణంతైతిల - 06:04:51 వరకు, గర - 17:30:46 వరకు పక్షంశుక్ల యోగంశివ - 07:08:55 వరకు, సిద్ధ - 29:21:11 వరకు


Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కార్మిక సంఘాల సమ్మె రద్దు

ప్రభుత్వంతో చర్చలు సఫలం..

డిమాండ్లను అంగీకరించిన సర్కార్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సిద్ధమైన ఆటో, క్యాబ్, స్కూల్ బస్సు డ్రైవర్ల సంఘాలు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాయి. ఆగస్టు 24 నుంచి ప్రారంభం కావాల్సిన నిరవధిక సమ్మెను విరమించుకుంటున్నట్లు యూనియన్ నాయకులు ప్రకటించారు. రవాణా శాఖ మిగతా 2లో..

## గూగుల్ ఫైర్‌బేస్ అడ్డాగా సైబర్ మోసాలు..

ఫిషింగ్, ఆర్థిక మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్ళు

57 వెబ్‌సైట్లను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశం

సైబర్ నేరగాళ్లు తమ మోసాలకు ఇప్పుడు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. టెక్నాలజీ దిగ్గజం గూగుల్‌కు చెందిన ప్రముఖ క్లౌడ్ సర్వీస్ 'ఫైర్‌బేస్' ప్లాట్‌ఫామ్‌నే తమ అడ్డాగా మార్చుకుని భారీ ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నట్లు భారత సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ గుర్తించింది. ఈ నేపథ్యంలో, మోసపూరిత కార్యకలాపాలకు వేదికగా మారిన మిగతా 2లో..

# మరింతగా కలలు కందాం..

సరికొత్త ఆవిష్కరణలు చేద్దాం..

ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సాధించిన చారిత్రక విజయానికి గుర్తుగా ఆగస్టు 23న జరుపుకునే జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 2023 ఆగస్టు 23న మన చంద్రయాన్-3 మిషన్ జాబిల్లి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా అడుగుపెట్టి ప్రపంచ చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఈ అద్భుతమైన ఘనతను స్మరించుకుంటూ, అంతరిక్ష రంగంలో భారత్ సాధిస్తున్న అద్భుత ప్రగతిని ప్రధాని మోదీ కొనియాడారు. "అందరికీ జాతీయ అంతరిక్ష దినోత్సవ శుభాకాంక్షలు! మనం ఇకపై మరింత ఉన్నతంగా కలలు కందాం.. సరికొత్త ఆవిష్కరణలతో మిగతా 2లో..

## 2035 నాటికి భారత సొంత అంతరిక్ష కేంద్రం

ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ వెల్లడి

అంతరిక్ష రంగంలో భారత్ మరో కీలక మైలురాయిని చేరుకునే దిశగా అడుగులు వేస్తోంది. 2035 నాటికి సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసే దిశగా భారత్ కృషి చేస్తునట్లు ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ తెలిపారు. ప్రతిపాదిత భారతీయ అంతరిక్ష కేంద్రంలోని తొలి మాడ్యూల్‌కు ఇప్పటికే ఆమోదం లభించిందని వెల్లడించారు. గగన్‌యాన్ మానవ సహిత అంతరిక్ష యాత్రతో పాటు స్పేస్ స్టేషన్ ఏర్పాటుపై కూడా ఇస్రో దృష్టి సారించిందని చెప్పారు. అహ్మదాబాద్‌లో ఆదివారం నిర్వహించిన మూడో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో వి.నారాయణన్ మిగతా 2లో..

## ఇరాన్‌లో భారీ గ్యాస్ నిక్షేపాలు..

7.5 ట్రిలియన్ క్యూబిక్ ఫీట్ల సహజ వాయువు గుర్తింపు

ఇరాన్ చమురు మంత్రి మొహ్సెన్ పక్నెజాద్ వెల్లడి

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు.. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న చమురు డిమాండ్ నేపథ్యంలో తాజాగా ప్రపంచ దేశాలకు ఒక భారీ శుభవార్త లభించింది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం కారణంగా తీవ్రంగా సతమతం అవుతున్న ఇరాన్‌కు భారీ ఉపశమనం కలిగించే వార్త ఒకటి వచ్చింది. అమెరికా ఆంక్షలతోపాటు.. ఇంధన ఎగుమతులపై ఆంక్షలు, యుద్ధ పరిస్థితులతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఇరాన్‌కు భారీ గ్యాస్ నిక్షేపం వెలుగులోకి రావడం ఊరటనిచ్చే పరిణామంగా మారింది. దక్షిణ ఫార్స్ ప్రావిన్స్‌కు సమీపంలోని ఓ గ్యాస్ క్షేత్రంలో ఏకంగా 7.5 ట్రిలియన్ క్యూబిక్ ఫీట్లకు పైగా సహజ వాయువు మిగతా 2లో..



## ఏపీ, తెలంగాణకు భారీ ముసురు వర్షాలు!

- ఒడిశాపై ఉన్న ఉపరితల ఆవర్తనం
- నేడు ఏపీ, తెలంగాణలోకి ప్రవేశం
- ఉత్తర, మధ్య తెలంగాణపై ప్రభావం
- తీరం దాటిన మరో అల్పపీడనం
- నేడు భారీ వర్షాలు కురిసే చాన్స్
- నగర వ్యాప్తంగా మోస్తరు జల్లులు

ఏపీ, తెలంగాణకు రెండు రకాల అంశాల వల్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ కనిపిస్తోంది. మొదటిది ఒడిశాపై ఉన్న ఉపరితల ఆవర్తనం. ఇది ఇవాళ ఏపీ, తెలంగాణలోకి వస్తుంది. ఉత్తర, మధ్య తెలంగాణ, ఉత్తరాంధ్రపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. దీనికి తోడు.. బెంగాల్ దగ్గర తీరం దాటిన మరో అల్పపీడనం.. దాని ప్రభావం చూపిస్తూ.. మిగతా 2లో..




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన విదేశీ పర్యటన ముగించుకుని, లండన్ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు. వాస్తవానికి ఆయన షెడ్యూల్ ప్రకారం బ్రిటన్ (యూకే)తో పాటు అమెరికాలోనూ పర్యటించాల్సి ఉంది. అయితే, ఆయన అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం లోని విదేశాంగ శాఖ 'పొలిటికల్ క్లియరెన్స్' నిరాకరించడంతో, కేవలం లండన్ పర్యటనను మాత్రమే పూర్తి చేసుకుని ఆయన స్వదేశానికి తిరిగి వచ్చారు. తన పర్యటనలో భాగంగా ఆయన తెలంగాణకు అత్యుత్తమ విద్యాసంస్థలను రప్పించే దిశగా కీలక చర్చలు జరిపారు. అమెరికా పర్యటన రద్దు వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే తన పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించిందని ఆరోపించారు. లండన్ టూర్ పూర్తి అయిందని పేర్కొన్న సీఎం రేవంత్.. హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని అంశాలపై సవివరంగా మాట్లాడతానని స్పష్టం చేశారు.

# పర్యటనపై రాజకీయం!!

## రాజకీయ కారణాలతోనే అనుమతి నిరాకరణ

- హైదరాబాద్‌కు వచ్చాక అన్నీ మాట్లాడుతా..
- లండన్ నుంచి బోస్టన్‌కు వెళ్లలేకపోతున్న
- పలు సంస్థలతో చర్చలు జరపాలనుకున్నా
- విద్యాభివృద్ధి కోసమే వెళ్లాలనుకున్నా..
- అధికారుల టూర్ మాత్రం ఆగదు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అమెరికా టూర్ రద్దుపై తీవ్ర విమర్శలు
- ముగిసిన సిఎం రేవంత్ లండన్ టూర్
- పర్యటనలో సాగిన చర్చలు, ఒప్పందాలు
- తెలంగాణ రైజింగ్ ప్రభుత్వ లక్ష్యం
- ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలి
- మాతృభూమి రుణం తీర్చుకోవాలి
- రాష్ట్ర అభివృద్ధిలోభాగస్వాములవ్వాలి
- తెలుగు ప్రవాసులకు సిఎం పిలుపు

అమెరికా పర్యటన రద్దు వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే తన పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించిందని ఆరోపించారు. లండన్ టూర్ పూర్తి అయిందని పేర్కొన్న సీఎం రేవంత్.. హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని అంశాలపై సవివరంగా మాట్లాడతానని స్పష్టం చేశారు. అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణ అంశంలో తనకు మద్దతుగా నిలిచిన మల్లికార్జున ఖర్గే, పార్టీ నేతలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తన అమెరికా పర్యటన రద్దు వ్యవహారంపై ఎక్స్ వేదికగాస్పందించారు. కేంద్ర విదేశాంగ శాఖ.. తన అమెరికా పర్యటనకు రాజకీయ కారణాలతోనే అనుమతి నిరాకరించిందని సంచలన ఆరోపణలు గుప్పించారు. ఈ నేపథ్యంలో అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లకుండా లండన్ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత తన పర్యటన రద్దుకు సంబంధించిన అన్ని విషయాలపై మాట్లాడతానని తేల్చి చెప్పారు. సోషల్ మీడియా వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి తన తాజా వ్యాఖ్యలను వెల్లడించారు. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ.. అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడంతో ముందుగా నిర్ణయించిన షెడ్యూల్‌ప్రకారం లండన్ నుంచి బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం రాజకీయ కారణాలతోనే జరిగిందని ఆయన పేర్కొన్నారు. అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించిన అంశంలో తనకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రేవంత్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ ప్రయోజనాల మిగతా 2లో..

# వేటు వేయాల్సిందే..!?

- పార్టీకి వ్యతిరేకంగా వ్యవహారశైలి
- వివాదానికి మరింత ఆజ్యం పోస్తోంది
- ప్రతిపక్షాలకు సహకరించేలా చేస్తోంది
- కొండా సురేఖపై నేతల విమర్శలు
- ఢిల్లీ పద్దలకు పలువురి ఫిర్యాదు!
- త్వరలో చర్యలు తీసుకునే అవకాశం!



కొండా సుస్మిత చేసిన వాఖ్యలు పార్టీలో తీవ్ర దుమారాన్ని లేపుతోంది. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యవహారశైలి ఉ ందని, ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసేలా ఆమె వ్యవహరిస్తున్నారని ఏఐసీసీకి తెలంగాణ పీసీసీ ఆదివారం తాజా నివేదిక పంపినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత పటేల్ అసత్య ఆరోపణలు చేస్తే వాటిని సురేఖ సమర్థించడాన్ని కొందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పుపట్టిన నేపథ్యంలో 'ఇది తనపై జరుగుతున్న కుట్ర' అని ఆమె తాజాగా మరో లేఖ రాయడంతో వివాదం మరింత ముదిరింది. ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేసేలా సుస్మిత పటేల్ మాట్లాడినా, మంత్రిగా ఉన్న కొండా సురేఖ కనీసం ఖండించకపోగా, తనపైనే కాంగ్రెస్‌లో కుట్ర చేస్తున్నారని పార్టీ నేతలపై మరోసారి అభాండాలు వేయడం సరికాదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ), పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ(డీఏసీ) భావిస్తున్నాయి. ఇదే విషయాన్ని ఏఐసీసీకి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు మిగతా 2లో..

### ఖర్గే వద్దకు చేరిన కొండా పంచాయితీ

- ఖర్గేతో మంత్రి కొండా సురేఖ భేటీ?
- తనపై కుట్ర జరుగుతోందని లేఖ
- దాదాపు 15 నిమిషాల పాటు సమావేశం
- పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడొద్దన్న ఖర్గే

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వద్దకు చేరింది. ఆదివారం బెంగళూరులో ఖర్గేతో మంత్రి సురేఖ సమావేశమైనట్టు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి రావడానికి ఒక్కరోజు ముందు ఈ భేటీ

మిగతా 2లో..

## నేటి నుంచి ఓటర్లకు నోటీసులు..

ఇంటింటికీ వెళ్లనున్న బీఎల్‌వోలు

దశలవారీగా నోటీసులు అందజేత

పూర్తి వివరాలు యాప్‌లో నమోదు



ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా తెలంగాణలోని 92.87 లక్షల మంది ఓటర్లకు నేటి నుంచి దశలవారీగా నోటీసులు అందించనున్నారు. వీరిలో 60.51 లక్షలు అనామలీస్, 32.36 లక్షలు అన్-మ్యాపింగ్ కేటగిరీల్లో ఉన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి నోటీసులు అందించి, వివరాలను యాప్‌లో నమోదు చేస్తారు. నిర్ణీత తేదీ, సమయంలో ఓటర్లు ఈఆర్వో, ఏఈఆర్వో ఎదుట ధ్రువపత్రాలతో హాజరు కావాల్సి ఉంటుంది. నోటీసు వచ్చినంత మాత్రాన ఓటు తొలగదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా ఓటర్ల వివరాల్లో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించి, అర్హులైన వారిని తుది జాబితాలో కొనసాగించనున్నారు. ఈ నెల 17న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసినప్పటికీ, మరుసటి రోజు నుంచి నోటీసులు ఇవ్వాల్సి ఉండగా కొన్ని పరిపాలనా కారణాలతో ప్రక్రియ వాయిదా పడింది. తాజాగా ఏర్పాట్లు పూర్తిచేసిన ఎన్నికల మిగతా 2లో..

## ఆరోగ్య శ్రీలోకి అదనపు చికిత్సలు!

1,835 రకాల చికిత్సలు అందుబాటులోకి

నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో వేగవంతమైన సేవలు

కుటుంబంలో ఒక్కరికి తీవ్రమైన అనారోగ్యం వస్తే ఆ కుటుంబం ఆర్థికంగా దశాబ్దాల కాలం వెనక్కి వెళ్లే పరిస్థితి ఉంటుంది. ఆస్తులు అమ్ముకోవడం, అప్పులపాలు కావడం పేద, దిగువ మధ్యతరగతి వర్గాలకు సర్వసాధారణంగా మారింది. అలాంటి సంక్షోభ మిగతా 2లో..



## అంతర్గత కుమ్ములాటలతో రేవంత్ ప్రభుత్వం

- అవినీతి, విభేదాలతో కూలిపోయే దశకు సర్కార్
- 30 శాతం కమీషన్ల సర్కార్‌గా కాంగ్రెస్ మారింది
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఫైర్
- నేడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పై 48 గంటల దీక్ష
- పోలీసుల ఆంక్షలకు భయపడబోమని వెల్లడి



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అంతర్గత కుమ్ములాటలతో కూలిపోయే దశకు చేరుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేయడం కష్టమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలను డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి 48 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రకటించారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి దీక్ష ప్రారంభమవుతుందని మిగతా 2లో..

# సంపాదకీయం

## దిగజారుడు వ్యాఖ్యలు

రాజకీయాల్లో హుందాతనం అవసరం. సమయానుకూలంగా మంచిగా మాట్లాడేలా వ్యవహరించాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. అందులోనూ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తికి ఇవన్నీ అవసరం. ప్రతిపక్ష నేతగా సమర్థత ఉంటేనే రాణిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్‌లో జోకర్‌లా, డ్రామాల్లో విదూషకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు. ఇటీవల వరుసగా పార్లమెంట్ సమావేశాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం కూడా రాహుల్ అన్న విషయం మరచిపోరాదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంతగా దిగజారిపోయారో అనడానికి నిదర్శనంగా నిలిచాయి. ఆలింగనాలే ప్రధాన మంత్రి మోదీ విదేశీ దౌత్యం అంటూ... లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు..ఆయన ఆహార్యం సామాన్యులకు కూడా వెగటు పుట్టించేలా ఉన్నాయి. అహంకారం హద్దులు దాటి రాహుల్ నోరుజారుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శం అక్కర్లేదు. ఇది ఓ రకంగా భారత ప్రతిష్ఠను దిగజార్చేలా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ చూడలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజం. ఎందుకంటే భారత దౌత్యంపై రాహుల్ చేసినవి దిగజారుడు వ్యాఖ్యలు చూశాక ఇలాంటి ప్రతిపక్ష నేత ఉన్నందుకు దేశ ప్రజలు సిగ్గుపడాలి. ఆయన ప్రవర్తన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాహుల్ వ్యాఖ్యలు విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. ఎందుకంటే రాహుల్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు వ్యవహరించిన తీరు పిచ్చిగా మారుతోందనడానికి చెప్పడానికి సిగ్గుపడాల్సిన పనిలేదు. భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ శ్రేణులంతా పొగడుతున్న వేళ..ఆయన భాషను, ఆహార్యాన్ని చూస్తుంటే..ఇతనూ ఒక నేతేనా అన్న సందేహం కలుగక మానదు. ఇలాంటి వారిచేతిలో భారత్ పదిలంగా ఉండగలదా అన్న భయం కలుగుతోంది. భారతదేశాన్ని నడపడానికి సుదీర్ఘ అనుభవం కావాలి. పనికిమాలిన నాటకాలు కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని జోకర్లని పిలవడం, మోడీని, అమిత్ షాలను కట్టగట్టి తిట్టడం పరిధికి మించిన విషయం. రాహుల్ వాడుతోన్న భాష మూర్ఖత్వాన్ని, నిరాశను తెలిజేస్తున్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అలాగే విదేశాల్లో వివిధ నేతలతో మోడీ ఆలింగనాలపైనా కువ్యాఖ్యలు చేశారు. నిజానికి ఓ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి విదేశీ నాయకులపై రాజకీయ వ్యాఖ్యలు చేసేటప్పుడు గౌరవప్రదమైన వైఖరి ప్రదర్శించాల్సి ఉంటుంది. తానొక విపక్షనేతను అన్నది మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు పారాకాష్టగా చూడాలి. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తరవాత ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా మారడానికి తపించారు. అయితే సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ వ్యవస్థగా మార్చేయడంతో భారత్ జోడో యాత్ర నాటి ఆదర్శం లేకుండా పోయింది. ఇప్పుడు జన్‌జి అంటూ మాట్లాడుతున్న రాహుల్ వారికి పార్టీలో అవకాశం ఇవ్వలేక పోయారు. ప్రియాంకగాంధీని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నిక చేయించుకున్నారు. తల్లి సోనియాను రాజ్యసభకు పంపారు. తాను రాయబరేలి నుంచి ఎన్నికయ్యారు. ఇది కుటుంబ పార్టీ అనకుండా ఎలా ఉండగలం. వృద్దనేతలంతా కాంగ్రెస్‌లో పాతుకు పోయారు. యువ నేతలను దరిచేరనీయకుండా చూసుకుంటున్నారు. వీరు జన్‌జీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక చెప్పుకోవడం సిగ్గుచేటు. 2024 సార్వత్రిక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను కాబోయే ప్రధానమంత్రి అని కీర్తించడం ప్రారంభించారు. కొందరు మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనకు వంతపాడుతూ వచ్చారు. రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు వెనుతిరిగి చూస్తే అంత సీన్ రాహుల్‌కు లేదని అనిపిస్తోంది. తాజాగా రాహుల్ చేష్టలు, వ్యాఖ్యలు ఆయనలో నాయకత్వ పటిమ లేదని నిరూపించాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేక పోతున్నారు. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానుకూలంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు. అక్కడా భారత పరువు పోయేలా మాట్లాడడం కూడా అలవాటు చేసుకున్నారు. 'ఓటు చోరీ'పై ఇలాగే చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రధాని కన్నా ఎక్కువ కష్టపడాలి. ఎక్కువగా కృషి చేయాలి. యూపీఏ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రాహుల్ మంత్రిపదవిని చేపట్టేందుకు అంగీకరించలేదు. దీంతో ఆయనకు అధికారంలో ఉండడం ఎలా అన్నది కూడా తెలియదు. ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు మాత్రం ఎలా నమ్ముతారు. గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని రాహుల్, ఇప్పటికీ పదేపదే అవే తప్పులు చేయడంతో పాటు, రాజకీయ హుందాను కోల్పోతున్నారు. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధాన మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా మరింతగా దిగజారిన నేతగా ప్రజల్లో చులకన భావం మూటకట్టుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తి నిజసానికి ప్రతిపక్ష నేతగా కూడా పనికిరాడు. ఇక ప్రధానిగా కావాలనుకంటున్న ఇతనికి వందిమాగధులు చేస్తున్న పొగడ్తలతో ఉబ్బిపోవడం తప్ప మరోటి తెలియడం లేదు. స్వయం ప్రకటితంగా ఇక తానే భావి ప్రధాని అనుకోవడంతో వచ్చిన మానసిక వైకల్యంగా చూడాలి. వీటిని అధిగమించితే తప్ప సమర్థనేతగా రాహుల్ రాణించడం కష్టం.

# వేటు వేయాల్సిందే..!?

మొదటిపేజీ తరువాయి..

పీసీసీ తాజాగా వివరించింది. ఇటు పీసీసీ నివేదికలు, ఎమ్మెల్యేల ప్రెస్‌మీట్‌లు, కొండా సురేఖ డీసీసీకి పంపిన లేఖలపై ఏఐసీసీ పెద్దలు ఇంటర్నల్‌గా విచారణ చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మరికొందరు రాష్ట్ర ముఖ్యనేతలతో ఏఐసీసీ మాట్లాడి మంత్రి కొండా సురేఖ వ్యవహారశైలిపై మరిన్ని వివరాలడిగి తెలుసుకున్నారు. మంత్రిగా ఉంటూ తన కుమార్తెతో నేరుగా సీఎంపైనే ఆరోపణలు చేయించడం సురేఖకు ఇదే మొదటిసారి కాదని, గతంలోనూ సుస్మిత పటేల్ ఇలాగే అసత్య ఆరోపణలు చేసినట్లు హైకమాండ్‌కు పలువురు నేతలు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు పలువురు కొండా సురేఖ దంపతులపై టీపీసీసీకి ఫిర్యాదు చేసినప్పుడు కూడా క్రమశిక్షణ కమిటీ విచారణ చేసి సర్ది చెప్పిందని, అప్పుడు అలా వదిలేయడం వల్లే ఇప్పుడు నేరుగా సీఎంపైకే దాడికి దిగారని ఓ ఎమ్మెల్యే తెలిపారు. వారిపై అప్పుడే డీఏసీ చర్యలు తీసుకుని ఉంటే పరిస్థితి ఇక్కడి దాకా వచ్చి ఉండేది కాదని ఏఐసీసీకి, పీపీసీకి తాజాగా ఫిర్యాదు చేసినట్లు వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు వివరించారు. తమ జిల్లాలోని ఏ ఒక్క ఎమ్మెల్యేతోనూ కొండా సురేఖకు సరైన కమ్యూనికేషన్ లేదని, ఇక అభివృద్ధి పనులకు మంత్రిగా ఆమె ఎలా సహకరిస్తారని వారు ప్రశ్నలు లేవనెత్తారు. ప్రధాన ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీలకు సహకరించే విధంగా మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత పటేల్ మాట్లాడుతున్నట్లు పార్టీ నేతలు ఏఐసీసీకి వివరించినట్లు తెలుస్తోంది. ఈ రెండు పార్టీలు చేస్తున్న ఆరోపణలనే సుస్మిత పటేల్ చేయడాన్ని ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వీలైతే ఈ రెండు పార్టీల్లో ఏదో ఒక దాని నుంచి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్న తీరుగా సుస్మిత పటేల్ మాటలు ఉన్నాయని పార్టీకి ఫిర్యాదు చేసినట్లు ఒక ఎమ్మెల్యే వివరించారు. స్వయంగా మంత్రి కుటుంబ సభ్యురాలే ఇలా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తుండటం వల్ల నిజాయతీగా పని చేస్తున్న కార్యకర్తల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని, కొండా సురేఖపై ఈసారి గట్టి చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ప్రతిష్ఠకే భంగం కలుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన వివరించారు.

### ఖర్గే వద్దకు చేరిన కొండా పంచాయితీ

మొదటిపేజీ తరువాయి..

జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. పార్టీలో అంతర్గతంగా ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో సురేఖ నేరుగా అధిష్ఠానాన్ని కలవడం చర్చనీయాంశమైంది. సుమారు 15 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో కొండా సురేఖ తన వాదనను ఖర్గే ముందు వినిపించినట్లు సమాచారం. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గానీ, కాంగ్రెస్ పార్టీకి గానీ, గాంధీ కుటుంబానికి గానీ వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని ఆమె వివరించారు. పార్టీలోని కొందరు నేతలు తనను లక్ష్యంగా చేసుకుని, మంత్రివర్గం నుంచి తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని, దీనిపై విచారణ చేపట్టాలని ఆమె ఖర్గేను కోరినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఖర్గే స్పందిస్తూ.. పార్టీకి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని సురేఖకు స్పష్టం చేసినట్లు సమాచారం. టికెట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపిక పూర్తిగా ఏఐసీసీ ఎన్నికల కమిటీ పరిధిలోని అంశమని, వాటిపై ఏకపక్ష ప్రకటనలు చేయకూడదని ఆయన హితవు పలికినట్లు తెలిసింది. కొండా సురేఖ కుమార్తె సుష్మిత.. సీఎం రేవంత్ రెడ్డి, పరకాల టికెట్‌పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పీసీసీ క్రమశిక్షణ సంఘం నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సురేఖ, ఆమె కుమార్తెపై కఠిన చర్యలు తీసుకోవాలని 20 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసే ప్రయత్నాలు ఫలించకపోవడంతోనే ఆమె నేరుగా ఖర్గేను కలిసినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# పర్యటనపై రాజకీయం!!

మొదటిపేజీ తరువాయి..

దృష్ట్యా తనకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, దేశవ్యాప్తంగా తనకు మద్దతు తెలిపిన ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు. లండన్‌లో తన సమావేశాలు, ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలను పూర్తి చేసినట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. గత 3 రోజులుగా తనకు




లభించిన మద్దతు పట్ల ఆయన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. లండన్ పర్యటన తర్వాత అమెరికాలోని బోస్టన్‌తో పాటు ఇతర నగరాల్లో పర్యటించి విద్య, నైపుణ్యాభివృద్ధి, సాంకేతికత, పెట్టుబడులు, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యాలపై చర్చలు జరపాలని ఆయన తొలుత ప్రణాళిక రూపొందించారు. అమెరికా పర్యటనలో ప్రముఖ విద్యా సంస్థలతో సమావేశాలు, భాగస్వామ్య ఒప్పందాలపై చర్చలు జరపాలని తెలంగాణ ప్రభుత్వం భావించింది. అయితే రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వకపోవడంతో ముఖ్యమంత్రి షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా పర్యటన రద్దు కావడంపై ఇప్పటికే కాంగ్రెస్, కేంద్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. పర్యటనకు అనుమతి నిరాకరణపై కేంద్ర విదేశాంగ శాఖ తన వివరణను వెల్లడించగా.. కేంద్రం నిర్ణయాన్ని కాంగ్రెస్ నేతలు తప్పుపడుతున్నారు. తాజాగా రేవంత్‌రెడ్డి కూడా ఈ అంశంపై బహిరంగంగా స్పందించారు. మరికొన్ని గంటల్లో తాను హైదరాబాద్‌కు వస్తున్నానని.. అక్కడికి వచ్చిన తర్వాత మిగిలిన అంశాలపై మాట్లాడతా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో ఆయన హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత ఎలాంటి వివరాలు వెల్లడిస్తారనే దానిపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. అమెరికా పర్యటన రద్దు వ్యవహారంపై సీఎం మరింత స్పష్టత ఇస్తారా.. కేంద్రంపై మరిన్ని విమర్శలు చేస్తారా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తమకు అనుమతి రాకపోయినా తెలంగాణ రైజింగ్ లక్ష్యం ఆగదని సీఎం స్పష్టం చేశారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం రాష్ట్ర అధికారుల బృందం అమెరికాలో పర్యటిస్తుందని వెల్లడించారు. హార్వర్డ్, ఎంఐటీ లాంటి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలతో అధికారులు ఒప్పందాలు పూర్తి చేస్తారని సీఎం ఆదేశించారు. కేంద్రం అనుమతి నిరాకరించడంతో తాను మాత్రం లండన్ పర్యటన ముగించుకుని ఆదివారం నేరుగా హైదరాబాద్‌కు తిరిగి రానున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన 'తెలంగాణ రైజింగ్' లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా బలంగా ప్రచారం చేయాలని లండన్‌లో ఉంటున్న తెలుగు ప్రవాసులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. విదేశీ పర్యటనలో భాగంగా ప్రస్తుతం బ్రిటన్‌లో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం ఉదయం లండన్‌లోని తెలుగు ప్రవాస ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ ఆత్మీయ భేటీలో తెలంగాణ అభివృద్ధి, భవిష్యత్ ప్రగతిపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. పుట్టి పెరిగిన మాతృభూమి రుణం తీర్చుకోవాలని, రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసులు కూడా భాగస్వాములు కావాలని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. హైదరాబాద్ నగరానికి మరిన్ని పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని, విదేశాల్లో ఉన్న తెలుగు సమాజం కూడా తమ వంతు సహకారం అందించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# కార్మిక సంఘాల సమ్మె రద్దు

మొదటిపేజీ తరువాయి..

మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ఉన్నతాధికారులతో జరిగిన చర్చలు సఫలం కావడంతో ఈ సానుకూల నిర్ణయం వెలువడింది. కార్మికులు లేవనెత్తిన ప్రధాన సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమ్మెను విరమించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్చల్లో ప్రభుత్వం అనేక ప్రధాన డిమాండ్లను అంగీకరించడం విశేషం. 2012 సంవత్సరం నుంచి పెంచని ఆటో చార్జీలను సవరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన తర్వాత హైదరాబాద్‌లోని ఆటోరిక్షా యూనియన్‌లు తమ నిరవధిక సమ్మెను విరమించుకున్నాయి. చార్జీల పెంపుపై సంబంధిత వర్గాలతో మాట్లాడి త్వరలో ఒక నివేదిక తయారు చేస్తామనీ, ఆ తర్వాత అధికారికంగా కొత్త రేట్లను ప్రకటిస్తూ జీవో జారీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం లభించడం ఆటో డ్రైవర్లకు పెద్ద ఊరట. అలాగే, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఒక ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌కు కూడా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించిన పూర్తి విధివిధానాలను ఖరారు చేయడానికి సెప్టెంబర్ 1వ తేదీన కార్మిక శాఖ, రవాణా శాఖ అధికారులు, యూనియన్ నాయకులతో కలిసి ఒక కీలక ఉన్నతస్థాయి సమావేశం



నిర్వహించనున్నారు. ప్రైవేటు సంస్థల దోపిడీ నుంచి కార్మికులను రక్షించేందుకు ప్రభుత్వం ఒక వినూత్న అడుగు వేసింది. ది ప్రింట్ రిపోర్ట్ చేసినట్లుగా, ఓలా, ఉబర్ వంటి ప్రైవేట్ అగ్రిగేటర్లకు దీటుగా తెలంగాణ ప్రభుత్వమే ఐటీ శాఖ ద్వారా స్వంతంగా ఒక రైడ్-హెయిలింగ్ మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. దీనివల్ల డ్రైవర్లకు న్యాయమైన ఆదాయం లభించడంతో పాటు, ప్రయాణికులకు కూడా సరసమైన ధరల్లో సురక్షితమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుంది. ప్రైవేట్ యాప్‌ల ద్వారా డ్రైవర్లకు జరుగుతున్న నష్టాన్ని నివారించడానికి ప్రభుత్వమే నేరుగా ఒక మొబైల్ అప్లికేషన్‌ను తీసుకొచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. నగరంలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు కూడా ప్రభుత్వం పర్యావరణహిత నిర్ణయాలు తీసుకుంది. పాత డీజిల్, పెట్రోల్ ఆటోలను పర్యావరణ అనుకూల ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకునేందుకు, లేదా కొత్త ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసేందుకు ఒక్కో డ్రైవర్‌కు రూ. 1.50 లక్షల ఆర్థిక సాయం (సబ్సిడీ) అందించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఆర్టీసీ సంస్థ ద్వారా స్వయంగా ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేసి నడుపుతారనే వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదనీ, అవన్నీ నిరాధారమైన తప్పుడు ప్రచారాలేనని రవాణా శాఖ మంత్రి స్పష్టం చేశారు. కార్మికుల ఉపాధికి ఎలాంటి భయం లేదని ఆయన హామీ ఇచ్చారు.

### గూగుల్ ఫైర్‌బేస్ అడ్డాగా సైబర్ మోసాలు..

మొదటిపేజీ తరువాయి..

దాదాపు 57 వెబ్‌సైట్లు, డేటాబేస్‌లను తక్షణమే తొలగించాలని కేంద్ర ప్రభుత్వం గూగుల్‌ను ఆదేశించింది. సైబర్ నేరగాళ్లు గూగుల్ ఫైర్‌బేస్ ద్వారా వెబ్‌సైట్లను హోస్ట్ చేసి, వాటిని అచ్చం ప్రముఖ బ్యాంకులు, ఇతర విశ్వసనీయ సంస్థల వెబ్‌సైట్లలాగే రూపొందిస్తున్నారు. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకుల పేర్లతో నకిలీ పేజీలను సృష్టించి వినియోగదారులను తప్పుదారి పట్టిస్తున్నారు. ఈ నకిలీ వెబ్‌సైట్లను చూసి నిజమైనవిగా భ్రమపడిన వినియోగదారులు తమ క్రెడిట్ కార్డ్ వివరాలు, వన్-టైమ్ పాస్‌వర్డ్ వంటి అత్యంత సున్నితమైన సమాచారాన్ని నమోదు చేసి మోసపోతున్నారు. ఫైర్‌బేస్ అనేది గూగుల్ అందించే ఒక క్లౌడ్ ఆధారిత డెవలప్‌మెంట్ ప్లాట్‌ఫామ్. మొబైల్ అప్లికేషన్లు, వెబ్‌సైట్లను సులభంగా, వేగంగా రూపొందించడానికి డెవలపర్లు దీనిని ఉపయోగిస్తారు. వెబ్‌సైట్ హోస్టింగ్, డేటా నిల్వ, యూజర్ అథెంటికేషన్ వంటి అనేక సేవలను ఇది రెడీమేడ్‌గా అందిస్తుంది. డెవలపర్లు ప్రతి అంశాన్ని మొదటి నుంచి నిర్మించుకునే శ్రమ లేకుండా ఇది సహాయపడుతుంది. విశ్వసనీయమైన గూగుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించడం వల్ల ఈ నకిలీ వెబ్‌సైట్లు అనుమానాస్పదంగా కనిపించవు. ఉదాహరణకు, పీఎం-కిసాన్ పథకం కింద సాయం అందిస్తామంటూ నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి, ప్రజలను నమ్మించి ఒక మాల్వేర్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. ఆ యాప్ ద్వారా బాధితుల ఫోన్లలోని విలువైన సమాచారాన్ని దొంగిలించి, దాన్ని ఫైర్‌బేస్‌లో ఉన్న తమ డేటాబేస్‌కు పంపుతున్నారు. ఇలా నకిలీ వెబ్‌సైట్, మాల్వేర్ యాప్, డేటాబేస్‌లతో కూడిన ఒక గొలుసుకట్టు వ్యవస్థను నేరగాళ్లు నిర్వహిస్తున్నారు. అయితే, ఇక్కడ సమస్య గూగుల్ ఫైర్‌బేస్ ప్లాట్‌ఫామ్‌ది కాదు, సైబర్ నేరగాళ్లు ఒక మంచి టెక్నాలజీని తమ స్వార్థానికి, మోసాలకు దుర్వినియోగం చేయడమే అసలు సమస్య. ఐ4సీ పంపిన నోటీసుల ఆధారంగా భారత ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఈ దాడుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు.

# ఏపీ, తెలంగాణకు భారీ ముసురు వర్షాలు!

మొదటిపేజీ తరువాయి..



జార్ఖండ్ వైపుగా వస్తూ.. మధ్యప్రదేశ్ వైపుగా వెళ్లబోతోంది. దాని సుడి గాలులు కూడా భారీగా ఏపీ, తెలంగాణకు మేఘాలను తెస్తున్నాయి. అందువల్ల రెండు రాష్ట్రాలకూ ఇవాళ రోజంతా వర్షాలు పడుతూనే ఉంటాయి. జూమ్ ఎర్త్ ఐకాన్ శాటిలైట్ ప్రకారం.. ఇవాళ ఆగస్టు 24 సోమవారం నాడు ఉత్తర తెలంగాణ, మధ్య తెలంగాణ, హైదరాబాద్‌లో ఉదయం నుంచి రాత్రి వరకూ వర్షాలు పడుతూనే ఉంటాయి. ఇవి జల్లుల లాగా, మోస్తరుగా పడతాయి. ఒకట్రెండు చోట్ల మాత్రం భారీగా కురుస్తాయి. రోజంతా మేఘాలు ఉంటాయి. గాలి వేగం గంటకు 30 కిలోమీటర్లుగా ఉంటుంది. ఉష్ణోగ్రత 25 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. తేమ 90 శాతం ఉంటుంది. ఇంత ఎక్కువ తేమ ఉండటం మంచి విషయం. దీని వల్ల రైతులకు సాగు నీరుగా వర్షపు నీరు లభిస్తుంది. గాలి వేగం కూడా కొంత తక్కువగానే ఉంటోంది కాబట్టి.. రైతులకు ఈ వర్షాలు మేలు చేస్తాయి. ఆంధ్రప్రదేశ్ సంగతి చూస్తే.. అక్కడ కూడా తేమ 80 నుంచి 90 ఉంది. ఐతే.. అది కోస్తా, ఉత్తరాంధ్రలోనే అలా ఉంది. రాయలసీమలో తేమ 50 శాతమే ఉంది. అంటే.. ఇవాళ రాయలసీమలో వర్షాలు పడటం కష్టం. కోస్తా, ఉత్తరాంధ్రలో మాత్రం రోజంతా పడతాయి. సాయంత్రం నుంచి వర్షం మరింత పెరుగుతుంది. అర్ధరాత్రి వరకూ ఇదే పరిస్థితి ఉంటుంది. ఉష్ణోగ్రత 26 నుంచి 31 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. గాలి వేగం గంటకు 40 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. ఏపీ అంతటా మేఘాలు ఉంటాయి. ఏపీ నుంచి బంగాళాఖాతంలోకి సుడి గాలులు వెళ్తున్నాయి. అందువల్ల సముద్ర తీరానికి వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలి. ఇవాళ బంగాళాఖాతంలో చేపల వేటకు వెళ్లొద్దని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏపీలో కూడా ఈ వర్షాలు రైతులకు మేలు చేస్తాయి. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన బులెటిన్ వివరాలు చూస్తే.. బెంగాల్, జార్ఖండ్ ప్రాంతంలో ఉన్న ఉపరితల అల్పపీడనం బాగా ప్రభావం చూపుతోంది. దానికి అనుబంధంగా బంగాళాఖాతం సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతీ దిశగా వాలి ఉంది. రాగల 24 గంటల్లో ఈ వ్యవస్థ ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ మీదుగా వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉంది. దీనికి తోడు రుతుపవన ద్రోణి కూడా ఉంది. ఈ పరిణామాలతో నైరుతీ రుతుపవనాలు జోరుగా ఉన్నాయి. వాటిలో తేమ బాగా పెరిగి.. వర్షాలు పడే ఛాన్స్ పెరిగింది. ఆగస్టు 24, 25 తేదీల్లో కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయి అని ఐఎండీ చెప్పింది. తెలంగాణలో ఆగస్టు 24న భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. కోస్తాంధ్ర, యానాంలో ఇవాళ విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపింది. ఇంకా.. ఆగస్టు 24 నుంచి 29 వరకూ.. రాయలసీమ, తెలంగాణ, కోస్తాంధ్ర, యానాంలో అక్కడక్కడా చెదురుమదురు నుంచి మోస్తరు వర్షాలు కూడా పడతాయని చెప్పింది. అంతేకాదు.. గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయనీ.. కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమలో ఆగస్టు 24 నుంచి 27 వరకూ అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. తెలంగాణలో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఆగస్టు 24, 25న ఈదురు గాలులు వీస్తాయని చెప్పింది. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ మరోసారి వర్షాలు జోరందుకున్నాయి. ప్రధానంగా హైదరాబాద్‌లో ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్, రాంనగర్, విద్యానగర్, అడిక్‌మెట్, కవాడిగూడ, దోమలగూడ, బాగ్‌లింగంపల్లి, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పురా, నల్లకుంట, తిలక్‌నగర్, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, మహేశ్వరం, తుక్కుగూడ, శంషాబాద్, బాలాపూర్, కందుకూరు, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, యూసుఫ్‌గూడా, సనత్‌నగర్, పంజాగుట్ట, ఫిలింనగర్, బోరబండ, ఎర్రగడ్డ, ఎస్సార్‌నగర్, కృష్ణానగర్, మధురానగర్ పరిసరాల ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది.

# అంతర్గత కుమ్ములాటలతో రేవంత్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..



రాంచందర్ రావు తెలిపారు. పోలీసుల ఆంక్షలకు భయపడబోమని, అనుమతి నిరాకరించినా దీక్ష చేసి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 12,000 కోట్లకు చేరాయని, దీనివల్ల 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో 10-15 శాతం కమీషన్లు ఉంటే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం '30 శాతం కమీషన్ల సర్కార్'గా మారిందని రాంచందర్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలనైతే, ఇప్పుడు 'రేవంత్ బ్రదర్స్' పాలన నడుస్తోందని విమర్శించారు. 22ఏ నిబంధనల పేరుతో రియల్ ఎస్టేట్ రంగాన్ని వేధిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట హామీలిచ్చిన రాహుల్ గాంధీకి తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదని అన్నారు. దమ్ముంటే హైదరాబాద్ వచ్చి విద్యార్థుల సమస్యలపై 'ఛత్రోంకీ గూంజ్' నిర్వహించి సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. కాగా, ప్రధాని మోదీ 25 ఏళ్ల సుపరిపాలన పూర్తవుతున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి నెల రోజుల పాటు 'మోదీ 25 సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహిస్తామని ప్రకటించారు.

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా నిర్వహించాలి

మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు





**మంచిర్యాల , 23, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ రెండో దశలో భాగంగా ఓటరు జాబితాల పునఃసమీక్ష ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండేలా, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాబితాలను పరిశీలించాలని ఆమె అన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో హాజీపూర్, లక్షెట్టిపేట్, దండేపల్లి మండలాల బూత్ స్థాయి ఏజెంట్లు, బూత్ స్థాయి ఏజెంట్ సూపర్‌వైజర్లకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ రెండో దశ ఓటరు జాబితాల పునఃసమీక్షపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేఖ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రజాస్వామ్య ప్రక్రియలో అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు అందేలా బూత్ స్థాయి ఏజెంట్లు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ జాబితాలో ఉన్న తప్పులు, మార్పులు, చేర్పులను గుర్తించి సంబంధిత ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయాలని తెలిపారు. ఓటరు జాబితా పునఃసమీక్షలో నిర్లక్ష్యానికి తావులేకుండా సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ మంచిర్యాల నియోజకవర్గం సమన్వయకర్త, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రావణ్ రావు, ప్రొఫెషనల్ కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్త రాఘవేంద్ర రెడ్డి, మాస్టర్ ట్రైనర్, జాతీయ సమన్వయకర్త, ఆదివాసీ కాంగ్రెస్ నరేష్ రాథోడ్ పాల్గొని రెండో దశలో బూత్ స్థాయి ఏజెంట్లు, బూత్ స్థాయి ఏజెంట్ సూపర్‌వైజర్లు చేపట్టాల్సిన విధులు, ఓటరు జాబితాల పరిశీలన, పునఃసమీక్ష విధానంపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల శ్రీనివాస్, తోట రవి, లక్షెట్టిపేట్ మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచ్ నలిమెల రాజు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ఏజెంట్లు, బూత్ స్థాయి ఏజెంట్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణ--12వ వేతన సవరణ కమిటీ సాధన సదస్సును జయప్రదం చేయాలి

- రూ.50 వేల కోట్లకు పైగా బకాయిలతో సింగరేణి ఆర్థిక సంక్షోభంలో
- కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా గళమెత్తాలి
- ఏబీకేఎంఎస్--బీఎంఎస్ జాతీయ కార్యదర్శి పి.మాధవ నాయక్



**మంచిర్యాల, 23, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థను పరిరక్షించడంతో పాటు కార్మికుల హక్కులు, ప్రయోజనాలను కాపాడేందుకు 12వ జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ) వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కొత్తగూడెంలో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘం (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) జాతీయ కార్యదర్శి పి.మాధవ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కేవలం బొగ్గు సంస్థ మాత్రమే కాదని, వేలాది కార్మిక కుటుంబాలకు జీవనాధారమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలు సకాలంలో అందకపోవడంతో రూ.50 వేల కోట్లకు పైగా బకాయిల భారాన్ని ఎదుర్కొంటూ సంస్థ తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి వంటి కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ ఆర్థికంగా బలహీనపడితే దాని ప్రభావం సంస్థ భవిష్యత్తుతో పాటు లక్షలాది కార్మిక కుటుంబాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సింగరేణిని రాజకీయ జోక్యాల నుంచి కాపాడుతూ, సంస్థకు రావాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, సంస్థ ఆర్థిక పరిరక్షణకు సమగ్ర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 12వ వేతన సవరణ కమిటీ ఏర్పాటులో జరుగుతున్న జాప్యం వల్ల సింగరేణి కార్మికుల్లో ఆందోళన నెలకొందని, ఇక ఆలస్యం చేయకుండా 12వ జేబీసీసీఐ వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. సింగరేణి పరిరక్షణ, సంస్థ ఆర్థిక బలోపేతం, కార్మికుల హక్కుల పరిరక్షణ, 12వ వేతన సవరణ కమిటీ సాధన అనే నాలుగు ప్రధాన అంశాలపై కార్మికులు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ నెల 25న సాయంత్రం 5.30 గంటలకు కొత్తగూడెంలోని కేఓఏ క్లబ్‌లో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు బీఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి శ్రీ రామ్మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని సింగరేణి పరిరక్షణ, సంస్థ ఆర్థిక పరిస్థితి, కార్మికుల హక్కులు, 12వ వేతన సవరణ కమిటీ సాధనపై సందేశం అందించనున్నారు. సింగరేణికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు ప్రత్యేక అతిథులుగా పాల్గొని సింగరేణి పరిరక్షణ, కార్మిక సంక్షేమం, సామాజిక న్యాయం, 12వ వేతన సవరణ కమిటీ సాధనపై తమ మద్దతు, ఆలోచనలు, సూచనలు, సందేశాలను అందించనున్నారు. సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సింగరేణి పరిరక్షణను కోరుకునే ప్రతి ఒక్కరూ సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరై సింగరేణి పరిరక్షణ, సంస్థ ఆర్థిక బలోపేతం, కార్మికుల హక్కుల సాధన, 12వ వేతన సవరణ కమిటీ ఏర్పాటు కోసం ఐక్యంగా తమ గళాన్ని వినిపించాలని పి. మాధవ నాయక్ పిలుపునిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత: గులాం జావిద్




**ఆసిఫాబాద్ ఆగష్టు 23 ప్రజా జ్యోతి :** పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల్లో ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు న్యూ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అడల్ట్ లిటరసీ సెంటర్స్--హెల్త్ అండ్ ఎన్విరాన్ మెంటల్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ వార్డ్ సభ్యుల ఫోరం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ గులాం జావిద్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని పెంచి కాపాడినప్పుడే కార్యక్రమానికి సార్థకత ఉంటుందన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో న్యూ లైఫ్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఫౌండర్, అధ్యక్షుడు పాస్టర్ బి. జయరాజ్, జనరల్ సెక్రటరీ బి. నిఖిల్ రాజ్, ప్రతినిధులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భక్తజన సంద్రమైన బాసర పుణ్యక్షేత్రం

భక్తులతో కిటికీలాడిన ఆలయక్యూలైన్లు - అక్షరాభ్యాస పూజల కొరకు తరలివచ్చిన భక్తులు

రెండు గంటలు సమయం పట్టిన అమ్మవారి దర్శనం - ఆలయం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు







**బాసర ఆగస్టు 23 (ప్రజా జ్యోతి) :** బాసర ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రం శుక్రవారం భక్తజన సంద్రంగ ఏర్పడింది మూలా నక్షత్రం ఏకాదశి ఆదివారం అమ్మవారి జన్మ నక్షత్రం కావడంతో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర తమిళనాడు కర్ణాటక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తమ చిన్నారులకు అక్షర శ్రీకర పూజలు జరిపించడానికి భారీగా తరలివచ్చారు పవిత్ర పుణ్య గోదావరి నదిలో పుణ్యస్థానాల ఆచరించి అమ్మవారి దర్శనార్థం క్యూలైన్లు బారులు తీరారు భక్తులు చేరుకోవడంతో క్యూ లైన్ లలో భక్తులతో కిటకిట లాడాయి భక్తులు తమ చిన్నారులకు అమ్మవారి చెంత అక్షర స్వీకార పూజలు జరిపించి అమ్మవారి దర్శనం చేసుకుని తమ ముక్కులను తీర్చుకున్నారు. ఆల అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు సుమారు అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం కావడంతో క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు ఏఈఓ గంగా శ్రీనివాస్ ఆలయ పర్యవేక్షకులు ఏర్పాట్లు చేశారు.

# ఆలయ నిర్మాణానికి శ్రీకారం







**బాసర ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** బాసరలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రేణుకపూర్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం శ్రావణమాసం సందర్భంగా ఆలయ పునర్నిర్మాణం అభివృద్ధిలో భాగంగా చండీ హోమం పూజలను భక్తిశ్రద్ధలతో, వేదమంత్రోచ్చారణలతో అర్చకులు ఘనంగా నిర్వహించారు. గణపతిహోమం, దేవతామూర్తులకు అభిషేక, అర్చన,హారతి విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ముత్తైదులు జంటలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లిరేపు స్వామివారి ఆలయ పునర్నిర్మాణం కోసం భూమి పూజ చేపట్టనున్నట్లు సర్పంచ్ వెంకటేష్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నూకం లింగారావు, రేణుకాపూర్ ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్యాట్ల సుఖేష్ రావు, కమిటీ సభ్యులు తెలిపారు.

# 20 ఏళ్ల చీకట్లకు తెర.. బాలాజీ గుట్టపై వెలుగులు

- మూడు రోజుల్లోనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు..
- విద్యుత్ సరఫరా కల్పించిన ఎమ్మెల్యే రామారావు పటేల్





**బాసర ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** తానూర్ మండలంలోని బోరేగాం గ్రామం బాలాజీ గుట్టపై దాదాపు 20 సంవత్సరాలుగా విద్యుత్ సరఫరా లేక భక్తులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గ్రామానికి వచ్చిన సందర్భంగా బాలాజీ ఆలయానికి విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విషయాన్ని వెంటనే పరిగణనలోకి తీసుకున్న ఎమ్మెల్యే రామారావు పటేల్, అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టారు. దీంతో కేవలం మూడు రోజుల వ్యవధిలోనే బాలాజీ గుట్టపై ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో దాదాపు రెండు దశాబ్దాలుగా నెలకొన్న సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే బాలాజీ గుట్టపై ఇన్నేళ్లుగా విద్యుత్ సరఫరా లేకపోయిందన్నారు. ఇకపై గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాలాజీ గుట్టపై విద్యుత్ సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హంగిర్గకు రూ.కోటిన్నర అభివృద్ధి నిధులు

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపనలో ఎమ్మెల్యే రామారావు పటేల్







**బాసర ఆగస్టు 23 (ప్రజా జ్యోతి) :** తానూర్ మండలంలోని హంగిర్గ గ్రామ అభివృద్ధికి సుమారు రూ.కోటిన్నర నిధులు మంజూరైనట్లు ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ సీజీఎఫ్ నిధుల నుంచి రూ.50 లక్షలతో చేపట్టనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కళ్యాణ మండపం, రోడ్లు, డ్రైనేజీతో పాటు హిప్నెల్లి నుంచి సరస్వతి నగర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. అంగన్‌వాడీ, వివో భవనాలు, గ్రామపంచాయతీ భవనం తదితర అభివృద్ధి పనులకు సుమారు రూ.కోటిన్నర వరకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. తానూర్ మండలానికి సంబంధించిన 27 ప్యాకేజీ అంశాన్ని పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్యాకేజీ పూర్తి చేయడానికి రూ.700 కోట్లకు పైగా బడ్జెట్ అవసరమవుతుందని తెలిపారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 27 ప్యాకేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 27 ప్యాకేజీ పూర్తయితే తానూర్ మండలం మొత్తం వ్యవసాయ రంగంలో సస్యశ్యామలంగా మారుతుందని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం





- పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, మేయర్ ధర్ని మధుకర్, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

**మంచిర్యాల, 23, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీ వాటర్ ట్యాంక్ ఏరియాలోని పోచమ్మ దేవాలయంలో పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ గౌరవ అధ్యక్షుడు, కార్పొరేటర్ బండారి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు అర్కాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా గణపతి హోమం నిర్వహించిన అనంతరం వేద పండితులు బుడి అరుణ్‌శర్మ, బుడి అనుదీప్‌శర్మ, సుబ్బ అభిషేక్‌శర్మ, వేదాంతు సచిన్‌శర్మ, గణేష్‌శర్మలు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ బండారి సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మహోత్సవంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం, రాష్ట్ర నాయకులు విజీత్‌రావు, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో మహిళల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. గర్భవాసం, బీజన్యాసం, మండపార్చన, మూలమంత్రం, కన్యాలగ్నంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన తదితర పూజా కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వర్యంలో భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



## ఆలయ పునర్నిర్మాణానికి దాతల క్యూ

దాతల సహకారంతో ఆలయపున నిర్మాణం పనులు చేపడతాం.. కమిటీ అధ్యక్షుడు



**బాసర ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** బాసర ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలోని రేణుకాపూర్ ఆలయ పునర్నిర్మానంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త స్వచ్ఛంద సేవ నిర్వాహకులు జ్ఞాని పటేల్ జాదవ్ తెలిపారు. ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఒక లక్ష రూపాయల నగదును నూతన ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్యాట్ల సుఖేష్ రావు,కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మనసు ప్రశాంతంగా ఉంటమే కాకుండా ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందన్నారు. ఆలయ పునర్నిర్మాణం కోసం స్థానికులతో పాటు నిజామాబాద్,నాందేడ్ జిల్లాలకు చెందిన భక్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు.

## పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు





**మంచిర్యాల , 23, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్‌లో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్స వంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులతో మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై అమ్మవారి కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించడంతో పాటు భక్తుల కోసం అన్నదాన సదుపాయం కల్పించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు-సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సురేఖ ప్రేమ్‌సాగర్‌రావును స్థానిక కార్పొరేటర్ బండారి సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, టీపీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇన్‌చార్జి నూకల రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా నిపుణుడితో విద్యార్థుల ఇంటరాక్టివ్ సెషన్



**మంచిర్యాల, 23, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అమెరికా నుంచి విచ్చేసిన పవన్‌కుమార్ విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి పరిశ్రమ, వ్యాపార రంగాల్లోని ప్రస్తుత పరిస్థితులు, అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్ కెరీర్ అవకాశాలపై విలువైన అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ నాలెడ్జ్, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. వ్యాపార రంగంలో ఉన్న అవకాశాలు, సంస్థలు ఉద్యోగుల నుంచి ఆశించే నైపుణ్యాలు, భవిష్యత్‌లో అందుబాటులో ఉండే వివిధ కెరీర్ మార్గాలపై ఆయన వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్ విద్యార్థులకు వాస్తవిక అనుభవాల ఆధారంగా అవగాహన కల్పించడంతో పాటు భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకునేందుకు ఎంతగానో ఉపయోగపడింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జిక్రన్ సయ్యద్, లలిత, మమతతో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## పేద ప్రజల సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్

-- సాయి నగర్ కాలనీలో స్మార్ట్ రేషన్ కార్ల పంపిణీ

-- తాజా మాజీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్

నాగర్ కర్నూల్ ఆగస్టు 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగుతుందని తాజా మాజీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ స్పష్టం చేశారు. ఆదివారం సాయి నగర్ కాలనీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి, సంక్షేమంలో



భాగంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు డీలర్లతో కలిసి స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మాజీ తాజా కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా ఎంతో వేల మందికి రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి పేద ప్రజల ప్రభుత్వమని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో కాలనీ వాసులు కౌన్సిలర్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కాలనీ వాసులకు ఆయన కోరారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో డీలర్లు గార్లపాటి అశోక్, శివకుమార్ కాలనీ వాసులు లబ్ధిదారులు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎమ్.బి చర్చిలో ఉమెన్స్ సండే వేడుకలు

నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సెంటినరీ ఎం.బి చర్చ్ లో ఆదివారం ఉమెన్స్ సండే వేడుకలను ఘ నంగా నిర్వహించారు. కార్యక్రమానికి హైదరాబాద్ లోని హిత అకాడమీలో థియోలాజి ఫ్యాకల్టీ విధులు నిర్వహిస్తున్న ఎం.శాంతకుమారి ముఖ్య ప్రసం



గికులుగా హాజరయ్యారు. సందర్భంగా ఆమె మా ట్లాడుతూ విశ్వాసులకు తల్లి అయిన శార కుమా రైలుగా క్రైస్తవ స్త్రీలందరూ క్రీస్తుప్రేమలో,విశ్వాసంలో,భక్తిలోను అభివృద్ధి చెంది కుటుంబానికి శాంతి సమాధానంగా ఉంటూ సంఘానికి దేశానికి మార్గ నిర్దేశకు లుగా ఉండాలనన్నారు. అనంతరం మహిళా కమిటీ చైర్పర్సన్ హుళదా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ స్త్రీలందరూ ఏసు ప్రభువును విశ్వాసం లో,ప్రేమలో మాదిరిగా ఉంచుకొని సంఘానికి దేశానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీ.ఎం.బి చర్చ్ ఉమెన్స్ కమిటీ సభ్యులు, సంఘస్తులు, యువకులు సుమారు 300 మంది పాల్గొన్నారు.

## నేడు నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో మంత్రుల పర్యటన

-రూ.474.82 కోట్లతో రహదారి పనులకు శంకుస్థాపనలు

నాగర్ కర్నూల్ ఆగస్టు 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో వైద్య, ఆరోగ్య & ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహా, రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సోమవారం పర్యటించనున్నారు.
పర్యటనలో భాగంగా మొత్తం రూ.474.82 కోట్ల అంచనా వ్యయంతో వివిధ ప్రాంతాల్లో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ హెచ్ ఏ ఎం తొలి దశ ప్యాకేజీల కింద చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్‌లో రూ.146.71 కోట్ల అంచనా వ్యయంతో 3 హ్యామ్ రహదారి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఇందులో అమ్రాబాద్–ఇప్పలపల్లి రహదారి బలోపేతం, బల్మూర్–నాగర్‌కర్నూల్ పీడబ్ల్యూడీ రహదారి విస్తరణ, అచ్చంపేట–రాకొండ రహదారి విస్తరణ పనులు ఉన్నాయి.
అనంతరం వనపర్తిలో కర్నెతండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభిస్తారు. తర్వాత కొల్లాపూర్ నియోజకవర్గంలోని దావాజిపల్లిలో రూ.41.75 కోట్లతో, వీపనగండ్లలో రూ.30.01 కోట్లతో, పెద్దదగడలో రూ.45.60 కోట్లతో, చిన్నంబావిలో రూ.39 కోట్లతో చేపట్టనున్న రహదారి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.పెంట్లవెల్లి మండలంలో రూ.171.75 కోట్ల అంచనా వ్యయంతో ఏడు రహదారి అభివృద్ధి పనులకు భూమిపూజ చేయనున్నారు. పెంట్లవెల్లి–వనపర్తి, పెంట్లవెల్లి–శ్రీరంగాపూర్, పెద్దకార్పాముల–అంబట్పల్లి, రాజాపూర్–ఏదుల, కొల్లాపూర్–లింగాల, తీగలపల్లి–ఏదుల, షనాయిలపల్లి–గౌరెడ్డిపల్లి రహదారుల విస్తరణ, బలోపేతం పనులు ఇందులో ఉన్నాయి.
ఈ పనులతో ఆయా ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడి, గ్రామాలు–మండల కేంద్రాలు–ప్రధాన పట్టణాల మధ్య రవాణా మరింత సులభతరం కానుంది.

## ఈ నెల 27న, ఉచిత కంటి చికిత్స శిబిరం

-ఆప్తాలామిక్ అధికారి కొట్ర బాలాజీ



నాగర్ కర్నూల్ : ఆగస్ట 23–ప్రజా జ్యోతి
జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ,అందత్వ నియంత్రణ సం స్థ ఆధ్వర్యంలో ఈనెల 27(గురువారం) ఉ: 9:00 నుండి 11:00 గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ ఆదివారం ఒ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గదినెంబర్ 102 లో వచ్చిన రోగులకు ప్రత్యేక కంటిపరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గలవారికి ఉచితంగా కంటిఆపరేషన్లకు మహబూ బ్ నగర్లోని ఎనుగొండ లయన్ రాంరెడ్డి కంటి ఆసు పత్రికి ప్రత్యేక అంబులెన్స్ ద్వారా పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్ష లు చేసుక్కొని రిపోర్టువెంట తెచ్చుకోవాలన్నారు. రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు లో ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్లు తమవెంట తెచ్చు కోవాలని తెలిపారు.వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించా లన్నారు.

## శ్రీ ఏక చక్రేశ్వర శివాలయం మంగళవారం రోజున సర్వేజనని క్ నూతన ఉత్సాహ కమిటీ...

ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 23..
బోధన్ పట్టణ భక్తజన మహాశయులకు,మరియు పట్టణ ప్రముఖులకు విజ్ఞప్తి. శ్రీ సర్వజనక గణేష్ నూతన ఏకచక్రేశ్వర శివ మందిరం బోధన్ నందు తేదీ:25-08-2026 మంగళ వారం రోజున ఉ:10 గంటల 30 ని:లకు 2026 సం: శ్రీ సార్వజనిక గణేష్ నూతన ఉత్సవ కమిటీ ఎన్నుకోనుటకు సమావేశం ఏర్పాటు చేయడమైనది. కావున ఇట్టి సమావేశ కార్యక్రమానికి భక్తులు, సకలజనులు సకాలంలో విచ్చేసి అందరి సమక్షంలో నూతన గణేష్ ఉత్సవ కమిటీ ఎన్నుకోవడానికి సహకరించగలరు.

## 51 కోట్ల అక్రమ లావాదేవిలపై ఫిర్యాదు చేసిన కలెక్టర్ స్పందించకపోవడం ఏమిటి .

సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముందు మహాధర్నా అఖిలపక్ష నాయకుల పిలుపు.

నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 23( ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని చేనేత సొసైటీలలో 51 కోట్ల అక్రమ లావాదేవిలు జరిగాయయని, అవినీతికి పాల్పడుతున్నారని నారాయణ పేట జిల్లా కలెక్టర్ శ్రీమతి సిహెచ్ ప్రియాంక గారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఏమిటని సమావేశంలో వారు మాట్లాడారు చేనేత కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ 9న జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా చేయబోతున్నట్లు వారు తెలిపారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం నిరసిస్తూ సొసైటీ పెద్దల అక్రమ లావాదేవీల పైన విచారణ చేయాలని ఉపయోగపడకూడదన్నారు . నేతన్న బీమా యోజన కింద ప్రభుత్వం అందజేస్తున్న ఐదు లక్షల రూపాయలు దళారీల చేతిలో పడుతున్నాయని ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా జీవనం కొనసాగిస్తున్న గాంధీనగర్ చేనేత కార్మికుల ఇళ్లకు యజమాన్యపు పక్కలు కల్పించాలన్నారు. 1961 సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముందు ధర్నాకు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. అంతలోపు చేనేత కార్మికుల చైతన్య ఉద్యమ కార్యక్రమము చేయనున్న మన్నారు వీధివీధిన చేనేత కార్మికులను స సమావేశ పరిచి గడపగడపన నేతన్నను కలవడం జరుగుతుందన్నారు. అనంతరం చేనేత ఉద్యమ





తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్, బహుజన సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు బొదిగల శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన (టిఆర్ఎస్) జిల్లా అధ్యక్షులు గవినోల శ్రీనివాస్ సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ,రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణ మడివాల్ చేనేత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కెంచి నారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో అఖిలపక్షపరిళ నాయకులు కార్మిక సంఘాల నాయకులు ఆధ్వర్యం లో జరిగిన కోరుతూ ఈ ధర్నా జరగబోతుందని తెలిపారు. అర్హులైన చేనేత కార్మికులకు సొసైటీలలో సభ్యత్వం ఇవ్వాలని ఎన్ని సార్లు విన్నవించుకున్న సొసైటీ ని నడిపిస్తున్న అధ్యక్ష కార్యదర్శులు పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీ లావాదేవీలను తమ వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకుంటున్న అధ్యక్ష కార్యదర్శులను సొసైటీ సభ్యత్వాలనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. చేనేత సొసైటీ కార్మికుల కోసం పనిచేయాలి తప్ప కొద్దిమంది స్వార్థపర ప్రయోజన కోసం కాదన్నారు . అది సంవత్సరంలో గాంధీనగర్ సొసైటీ ఆధ్వర్యంలో 100 మంది చేనేత కార్మికులకు 444 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు అందజేసి ఇల్లు నిర్మించి ఇచ్చారన్నారు అయితే కార్మికులకు ఇంటి యజమాన్యపు హక్కులు కల్పించకపోవడం వలన సొంత ఇంటిలోనే పరాయివారిలా జీవించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు . చేనేత కార్మికుల సమస్యలపై కలెక్టర్ గారికి విన్నవించిన పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు అందుకే అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాన్ని అఖిలపక్షం నాయకులు విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు గుద్దే నర్సింహ, తెలుగుదేశం పార్టీ నాయకులు రాఘవ నాయుడు ,సిపిఎం నారాయణ పేట పట్టణ నాయకులు సోఫీ బజార్ హుస్సేన్, బహుజన సమాజ్వాది పార్టీ నాయకులు అశోక్,గౌతమ్ శివ ,అజయ్ ,చేనేత కార్మిక సంఘం మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు హాజీ తుల్జారం, చేనేత కార్మిక సంఘం పట్టణ నాయకులు యాబన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు

## ఆటో కార్మికుల వెన్నెముకను కాంగ్రెస్ ప్రభుత్వం విరగొట్టింది

- ఈ నెల 24న ఆటో బంద్‌కు సహకరించాలి : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్ ( ప్రజా జ్యోతి బ్యూరో ): ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఈ నెల 24న నిర్వహించనున్న ఆటో బంద్‌కు సంబంధించిన విమర్శించారు. భార్యకు ప్రయాణం ఉచితం అని చెప్పి భర్తపై టికెట్ భారం పెంచినట్టుగా పరిస్థితి మారిందని వ్యాఖ్యానించారు. ఉచిత బస్సు ప్రయాణం అమలుతో ఆటో కార్మికుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిందని ఆయన అన్నారు. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, ప్రతి నెలా రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఆటో కార్మికులతో పాటు ఆర్టీసీ ఉద్యోగులు కూడా ఆందోళన







పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల వెన్నెముకను కాంగ్రెస్ ప్రభుత్వం విరగొట్టిందని విమర్శించారు.
రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బస్సుల్లో రద్దీ పెరిగి సీట్లు దొరకక మహిళలు అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం కొత్త బస్సులను సమకూర్చకుండా పాత బస్సులనే నడుపుతోందని వేలాది కుటుంబాలు ఆటోలపై ఆధారపడి జీవిస్తున్నాయని, ఆటోల ఈఎంఐలు చెల్లించలేక, పిల్లల చదువుల ఫీజులు కట్టలేక, కుటుంబాలను పోషించేందుకు ఆదాయం లేక అనేక మంది ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.
రైతులు, మహిళలు, ఇతర వర్గాలకు ఇచ్చినట్టుగానే ఆటో కార్మికులకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి మాట తప్పిందని ఆరోపించారు. ఆటో కార్మికుల బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా పోరాడితే ప్రభుత్వం దిగివస్తుందని, ప్రజా ఉద్యమాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 24న నిర్వహించనున్న ఆటో బంద్‌కు ప్రజలు, అన్ని వర్గాల వారు సహకరించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కోరారు.

## ఆటో ,క్యాబ్ ,కారు ,తుఫాన్ డ్రైవర్స్ బందును విజయవంతం చేద్దాం .

సిఐటియు జిల్లా కార్యదర్శి బందమీది బలరామ్ .

నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 23( ప్రజా జ్యోతి)
ఆగస్టు 24 నుంచి రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ కారు ఆటో డ్రైవర్ బందును విజయవంతం చేద్దామని సిఐటియు జిల్లా బలరామ్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యానికి ఎలక్ట్రానిక్ వెహికల్ ఆటోలు పరిమిషన్ ఇవ్వడం వలన ఆటో డ్రైవర్స్ తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది నేడు హైదరాబాద్ కి పరిమితమైనప్పటికీ భవిష్యత్తులో వివిధ జిల్లాల కూడా విస్తరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్స్ కు ఆర్టీసీ యాజమాన్యానికి ఎలక్ట్రానిక్




ఆటో అనుమతి ఇవ్వడం శరఘాతమన్నారు. ఆటో ,తుఫాను ,కారు , వ్యాన్ క్యాబ్ తదితర రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్ ల సంక్షేమాన్ని కాపాడేందుకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆటో డ్రైవర్స్ కు జీవన భృతి 12 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఉన్నత పాఠశాల భీంగల్ లో ఇందూర్ విభాగ్ గణిత విజ్ఞాన సంస్కృతి మహోత్సవ్.

బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఆగస్టు 23 సరస్వతి విద్యా మందిర్ ఉన్నత పాఠశాల




భీంగల్ లో ఈరోజు ఇందూర్ విభాగ్ గణిత విజ్ఞాన సంస్కృతి మహోత్సవ్ (సైన్స్ ఫేర్) కార్యక్రమం జరిగింది. ఇట్టి సైన్స్ ఫేర్ పోటీలలో నిజామాబాద్ జిల్లాలోని భీంగల్, ఆర్మూర్, నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, లింగంపేట్ శిశు మందిర్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.
సైన్స్ ఫేర్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సరస్వతి విద్యా మందిర్ భీంగల్ పాఠశాల అధ్యక్షులు డాక్టర్ జి .బసంత రెడ్డి , పాఠశాల ప్రధాన కార్యదర్శి శ్రీ నర్సయ్య , ఇందూర్ విభాగ్ కార్యదర్శి కార్యదర్శి తెలంగాణ పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు రెడ్డి గారి హరిస్మరన్ రెడ్డి , సరస్వతి విద్యాపీఠం ఇందూర్ జిల్లా కార్యదర్శి రావుల రవినాథ్ , సరస్వతి విద్యాపీఠం కామారెడ్డి జిల్లా కార్యదర్శి గిరెడ్డి రాజి రెడ్డి కామారెడ్డి పాఠశాల ఉపాధ్యక్షులు సామ గంగారెడ్డి , తపస్ ఉపాధ్యాయ సంఘ పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు కీర్తి సుదర్శన్ చేతుల మీదుగా మెమొంటోలను అందజేయడం జరిగింది.
న్యాయ నిర్ణేతలుగా పీ లింబద్రి , ఏ గంగా మహేష వై భూమేశ్వర్ , ఎన్ శ్రీనివాస్ , డి నరసింగరావు , పి శ్రీనివాస్ జి గంగాదాస్ , ఆర్ ప్రదీప్ , వై సునీల్ సిహెచ్ ధర్మపురి , ఏ కృష్ణ , ఎం రాజ్ కుమార్ , కి.రవిచందర్ , ఏ కళావతి వ్యవహరించినారు.
ఇట్టి కార్యక్రమంలో భీంగల్ పాఠశాల విద్వత్ సమితి సంయోజక్ యేన్ను శ్రీధర్ , ప్రబంధకారిని సభ్యులు మంచె గణేష్ ప్రధానాచార్యులు పి సాయి చరణ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి నర్సారెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ నోముల అశ్విన్ రెడ్డి కామారెడ్డి పాఠశాల ప్రధానాచార్యులు నల్ల నాగభూషణ్, ఆర్మూర్ పాఠశాల ప్రధానాచార్యులు ఏం వినోద్ కుమార్, వివిధ పాఠశాల లో పనిచేస్తున్న మాతాజీలు, ఆచార్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అలుగెత్తిన పెద్ద చెరువు.. ఆనందంలో ఇందల్వాయి గ్రామ ప్రజలు

ఇందల్వాయి( ప్రజా జ్యోతి) ఆగస్టు. 23
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన పెద్ద చెరువు నిండుకుండలా నిండి అలుగు పారడంతో గ్రామ ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. చెరువు అలుగు నుంచి నీరు ఉరకలెత్తుతూ దిగువ ప్రాంతాలకు ప్రవహించడంతో రైతులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చెరువులో నీరు సమృద్ధిగా చేరడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా పొలాల వద్ద ఉన్న బోర్లు, బావులు ఎండిపోకుండా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చెరువులు నిండటం వల్ల పంటలకు నీటి భరోసా కలగడంతో పాటు రాబోయే రోజుల్లో తాగునీటి సమస్యలు కూడా కొంతమేర తగ్గే అవకాశం ఉంది. "కాలం కలిసిరాక చెరువులు ఎండిపోయి, బావులు బోర్లు వట్టిపోయిన సందర్భాలు ఎన్నో చూశాం. ఈసారి చెరువు నిండిపోయి అలుగు పారడం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది" అని స్థానికులు పేర్కొంటున్నారు. మనుషుల మాటలు ఒకటైతే.. ప్రకృతి నిర్ణయం మరొకటి అన్నట్లుగా, ఎప్పుడు వర్షం కురవాలి, ఎప్పుడు చెరువులు నిండాలి అన్నది ఎవరి చేతుల్లోనూ ఉండదు. ప్రజలు కష్టాల పాలుకాకుండా ఉండాలని భగవంతుడు కరుణిస్తే.. ఆ వరాన్ని గంగమ్మ తల్లి నీటి రూపంలో అందిస్తుందని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో చెబుతున్నారు. చెరువు అలుగు పారడం కేవలం ఒక నీటి ప్రవాహం మాత్రమే కాదని, చుట్టుపక్కల గ్రామాల రైతుల జీవితాలకు కొత్త ఆశను నింపే వరప్రసాదమని పలువురు అభిప్రాయపడుతున్నారు. చెరువు నీటితో భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగి బావులు, బోర్లలో నీరు నిలిచి పంటలు పండాలని, గ్రామాల్లో ప్రజలు సుఖసంతో





షాలతో ఉండాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. "గంగమ్మ తల్లి కరుణతో నిండిన పెద్ద చెరువు.. రైతన్నకు నీటి భరోసా.. గ్రామాలకు సంతోషం" అంటూ ఇం

## పాదయాత్ర చేస్తున్న భక్తులకు అల్పాహారం...

ప్రజా జ్యోతి, బోధన్ ఆగష్టు 23..
పవిత్ర శ్రావణమాసంలో భాగంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి కూడా గ్రామాలలో ఉన్న ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గ్రామాలు సమృద్ధిగా అభివృద్ధి చెందాలని బోధన్ మండలంలోని కల్దుర్కి, ఖండ్గాం, సిద్ధాపూర్, రాంపూర్, వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున లింగేశ్వర ఆశ్రమం మల్లారం గుట్ట వరకు



పాదయాత్ర గా వెళ్తున్న సందర్భంగా భక్తులకు గత నాలుగు సంవత్సరాలనుండి ఎంపీఆర్ ఫౌండేషన్ అధినేత బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి భక్తులకు అల్పాహారం, పండ్లను పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఈ ఏడాది ఆదివారం పాదయాత్ర గా వెళ్తున్న భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సిర్ప సుదర్శన్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు సాయిలు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు న్యాలం శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ జ్యోతి శంకర్, పెద్దలు రాంజీ, రాజన్న, హంగర్గ రాజు, దిగంబరు గురూజీ, శివ , చందు, అశోక్, లక్ష్మణ్, జ్ఞానేశ్వర్, భజన మండలి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో సంఘాల సభ్యులకు శిక్షణ

గాంధారి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలోని సింధు గ్రామ సంఘం ఆధ్వర్యంలో సంఘాల సభ్యులకు ఆదివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.



సీనియర్ సీఆర్పీ శ్వేత అనురాధ సభ్యులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సంఘాల కార్యకలాపాలు, సభ్యుల బాధ్యతలు, సంఘాలను సమర్థవంతంగా నిర్వహించే విధానాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు పైమా లక్ష్మి, సీసీ గొర్రె రాములు, వీఓఏ లక్ష్మీదేవి, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న పరకాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం



**పరకాల ఆగస్టు 23 ప్రజాజ్యోతి :** వివిధ నేరాలకు సంబంధించి పట్టుబడిన వాహనాలను ఈ నెల 25న పరకాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ పి.తాతాజీ తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు ఆగస్టు 25న ఉదయం 11 గంటలకు పరకాల ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు వాహనాల అప్‌సెట్ ధరలో 50 శాతం డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. వేలంలో పాల్గొనాలనుకునే వారు నిర్ణీత సమయానికి పరకాల ఎక్సైజ్ స్టేషన్‌కు హాజరుకావాలని సీఐ తాతాజీ సూచించారు.

## బూడిద లక్ష్మి పార్థీవ దేహానికి నివాళులు

### అర్పించి అంత్యక్రియలు పాల్గొన్న రాపాక ప్రశాంత్



**రాయపర్తి ఆగస్టు 23 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బూడిద లక్ష్మీ అనారోగ్యంతో ఆదివారం మరణించగా వారి పార్థివదేహా నికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి నీ తెలియజేసినారాపాక ప్రశాంత్. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## హర్ ఘర్ జల్" అంతకము ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి

- నీటి నాణ్యత పరీక్షించి తాగునీరు
- బద్దం సుగుణమ్మ సర్పంచ్ జగన్నాధపల్లి

**వరంగల్, ఆగస్టు 23 ప్రజా జ్యోతి :** జిల్లా రాయపర్తి మండలం జగన్నాధపల్లి గ్రామంలో నిర్వహించిన హర్ గర్ జల్!ఈ మిషన్ ద్వారా ప్రధానంగా గ్రామీణ కుటుంబాలకు ఫంక్షనల్ హౌస్ హోల్డ్ టాప్ కనెక్షన్ (ఎఫ్ హెచ్ టి సి) ద్వారా అన్ని కుటుంబాలకు నీళ్ళు అందించడం ఈ పథకం లక్ష్యం అండ్ అనీ గ్రామ సర్పంచ్ తెలిపారు. సందర్భంగా శనివారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజేందర్ మాట్లాడుతూ హర్ ఘర్ జల్ ప్రధాన లక్ష్యాలు వివ రించాడు. ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయి కనెక్షన్ సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు, నిరంతర/ క్రమబద్ధమైన నీటి సరఫరా, నీటి వనరుల సంరక్షణ గ్రామస్థాయిలో నీటి నాణ్యత పరీక్ష, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం నిర్వహిస్తున్నామని... త్రాగు నీళ్లలో 150బి 300వరకు ఖనిజ లవనాలు ఉండాలి అనీ అధిక కనిజలవనాలు 450, 600 ఉన్న బోర్ వాటర్ కంటే మిషన్ భగీరథ నీళ్లలో సరిపడా ఆరోగ్యంగా ఉండే కనిజ లావనాలు ఉంటాయని తెలిపారు. మహుబుభాబాద్, వాటర్ గ్రిడ్ నుండి జగన్నాధపల్లి లాస్ట్ గ్రామంగా ఉన్నందున కొంచం తక్కువ వాటర్ ఫ్లో వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, నీటి నాణ్యత పరీక్ష అధికారులు, గ్రామస్తులు, మహిళలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నూతన సినిమా పాటల సిడి విడుదల చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**రాయపర్తి ఆగస్టు 23 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం డైరెక్టర్ నవ నీత్ కుమార్ రూపొందించిన నూతన పాటను ఘనంగా విడుదల చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ నవనీత్ కుమార్, హీరో పవన్, రచయిత సాయి కుమార్ ,బలభద్ర రూపొందించిన ఏడిపిస్థివే చిట్టి ప్రేమను చంపి అనే పాటను హైదరాబాద్ లోని వారి నివాసంలో విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు

ఈ పాటను విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవాలని ఆకాంక్షించారు. ఈ పాటను చాలా అద్భుతంగా రూపొంచించారు అని ఈ పాట ను ప్రేక్షకులు తప్పకుండ చూసి ఆదరించాలని వారు కోరారు.

## ములుగు జిల్లా సిపిఎస్ ఉద్యోగుల జంగ్ సైరన్

### చలో హైదరాబాద్‌కు తరలిన ములుగు జిల్లా సిపిఎస్ ఉద్యోగులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం(టిఎస్ సిపిఎస్ఇయు)ఆధ్వర్యంలో హైదరాబాదులో తలపెట్టిన జన జాగరణ యాత్ర బహిరంగ సభకు ములుగు జిల్లాకేంద్రం నుండి సుమారు 500 మంది ఉద్యోగులు హైదరాబాదుకు బయలుదేరి వెళ్ళారు.తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం (టిఎస్ సిపిఎస్ఇయు) ములుగు జిల్లా అధ్యక్షుడు అన్నవరం రవికాంత్ ప్రధాన కార్యదర్శి మంకిడి రవి, రాష్ట్ర కార్యదర్శి గుల్లగట్టు సంజీవ ఆధ్వర్యంలో భారీ ఎత్తున 4 బస్సులు 12 కార్లలో బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జన జాగరణ యాత్ర బహిరంగ సభతో ప్రభుత్వం దిగివచ్చి సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ ను పునరుద్ధరింప చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు కంచు ప్రభాకర్,డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగ నరేందర్ కుమార్,ఆర్ యు పిపిటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్,సిపిఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు మహి పవన్,కార్యదర్శి నరేష్, వాజేడు మండల అధ్యక్షుడు స్వరూప్ సింగ్,మంగపేట మండల అధ్యక్షుడు సనప శ్రీధర్,నాయకులు మాలోత్ రాజు,సోలం వెంకటేశ్వర్లు, కాక సమ్మయ్య,బిక్షపతి, మక్బుల్ పాషా,ఫార్మసీ ఉద్యోగుల సంఘం నాయకులు సిద్ధబోయిన వెంకట్,స్వామి,వనజ, మహేష్,వైనాల స్వామితో పాటు వివిధ మండలాల ఉద్యోగులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరఘాట్ పునరుద్దరణ పనులకు నో..కొత్త పుష్కరఘాట్ కే అధికారుల మొగ్గు

- 6 కోట్లతో గంపోనిగూడెం వద్ద కొత్త పుష్కరఘాట్‌కు టెండర్లు..?
- కాంట్రాక్టర్‌లతో కుమ్మక్కై మంత్రికి తెలియకుండా టెండర్లు..?





**మంగపేట, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా అన్న సామెతను అక్షరాలా నిజం చేస్తున్నారు నీటిపారుదల (ఐబీ) శాఖాధికారులు. లక్షల్లో పునరుద్ధరణ పనులు పూర్తికావాల్సిన పుష్కర ఘాట్ పనులను పక్కన పెట్టి కొత్త పుష్కర ఘాట్ నిర్మాణానికి కోట్లాది రూపాయలతో టెండర్లు నిర్వహనకు పిలుపునిచ్చి విస్మయపరిచారు. కాంట్రాక్టర్ లపై ఐబీ అధికారులకు ఎక్కడాలేని ప్రేమ పుట్టుకొచ్చింది. ఇంకే ముంది మంత్రి సీతక్క ఆదేశాలను, మంగపేట ప్రజల ఆకాంక్షను విస్మరించి కొత్త పుష్కార ఘాట్ ను మరోచోట నిర్మించేందుకు ఏకంగా 6 కోట్ల రూపాయల టెండర్ నిర్వాహణకు పూనుకున్నట్లు సమాచారం. మంగపేట గోదావరి తీరప్రాంతం పొదుమూరు వద్ద మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన పుష్కరఘాట్ విషయంలో ఐబీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి మంత్రి సీతక్క చేసిన ప్రతిపాదనలను పక్కనపెట్టి కొత్త పుష్కరఘాట్ నిర్మాణం కొరకు 6 కోట్లతో టెండర్లు నిర్వహించినట్లు ఆరోపనలున్నాయి. 2015 గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది రూపాయలతో పుష్కర ఘాట్ ను నిర్మించారు. గోదావరి వరద ఉద్ధృతికి మూడేళ్ళ క్రితం పుష్కర ఘాట్ కొట్టుకుపోయింది. కాగా అదే పుష్కర ఘాట్ పునరుద్ధరణ పనులకు కోటి రూపాయల లోపే ఖర్చు అయ్యే అవకాశాలు ఉన్నా, అధికారులు 6 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయడం పలు రకాల అనుమానాలకు తావిస్తోంది. ప్రజల కోరిక మేరకు పాత పుష్కరఘాట్‌ను పునరుద్దరించి మండల కేంద్రంలోని శ్రీఉమాచంద్రశేఖరస్వామి ఆలయం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడంతో పాటు పుష్కరాల సమయంలో మండల కేంద్రంలోని వ్యాపారులకు వ్యాపారాలు పెరిగి లబ్ది చేకూరేలా మండల కేంద్రంలో డబుల్ లేన్ రోడ్డు, డివైడర్, సెంట్రల్ లైటింగ్, కొత్త బస్టాండ్, డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 2015 గోదావరి పుష్కరాల కంటే ఘనంగా 2027లో జరిగే పుష్కరాలను నిర్వహించాలని మంత్రి సీతక్క ఐబీ, రెవిన్యూ పోలీస్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ క్రమంలోనే మంగపేట మండల కేంద్రంలోని ప్రస్తుతమున్న పుష్కరఘాట్ గోదావరి వరదలకు పాక్షికంగా కొట్టుకపోయిన దానిని పునరుద్దరించి అక్కడే పుష్కరాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇటీవల పుష్కరాల నిర్వాహణపై నిర్వహించిన ప్రజా అభిప్రాయ సదస్సులో సైతం మండల కేంద్రం ప్రజలు ముక్త కంఠంతో సదస్సుకు హాజరైన అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఆర్డీఓ, ఐబీ అధికారుల ముంది పాత పుష్కరఘాట్ పునరుద్దరించాలని పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పుష్కరాలను ఘనంగా నిర్వహించాలన్న కృత నిశ్చయంతో ఉన్న మంత్రి సీతక్క నిర్ణయానికి బిన్నంగా ఐబీ అధికారులు మంగపేట శివారులోని గంపోనిగూడెం గోదావరి వద్ద కొత్త పుష్కరఘాట్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి ఏకంగా టెండర్లు నిర్వహించి మంత్రికి తెలియకుండా కాంట్రాక్టర్లతో కుమ్మక్కై 6 కోట్లను కొల్లగొట్టేందకు సిదమైనట్లు ఆరోపణలున్నాయి. తక్కవ ఖర్చుతో ప్రజలకు అనువైన చోట పుష్కరాలను నిర్వహించాలన్న మంత్రి ఆలోచనను పరిగణలోకి తీసుకోని ఐబీ అధికారులు 6 కోట్లతో గంపోనిగూడెం వద్ద కొత్త పుష్కరఘాట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలియవచ్చింది. పాత పుష్కరఘాట్ పునరుద్దరణకు కేవలం 60 లక్షల నుండి కోటితో జరిగే పనిని ఐబీ అధికారులు కాంట్రాక్టర్ లతో కుమ్మక్కై కొత్త పుష్కరఘాట్ నిర్మాణానికి 6 కోట్లతో టెండర్లు పిలవడం చర్చనీయాంశంగా మారింది. మండల కేంద్రంలోని పాత పుష్కరఘాట్ ను పునరుద్దరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త పుష్కర ఘాట్ నిర్మాణానికి కాంట్రాక్టర్లకు సహకరించిన ఐబీ అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని మంగపేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- నేడు రాయపర్తి లో మండల ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి

**రాయపర్తి ఆగస్టు 23 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో సోమవారం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆహార భద్రతలో నూతన అధ్యాయానికి తెరలేపుతూ పూర్తి పారదర్శకంగా ఆహార భద్రత అందేలా ప్రభుత్వం రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డుల ప్రజా పంపిణీ కార్యక్రమంలో సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొన్ని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేయనున్నరని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు,జిల్లా నాయకులు మండల నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, పార్టీకార్యకర్తలు, లబ్దిదారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, నిర్ణీత సమయానికి కార్యక్రమంలో పాల్గొనగలరు.

## మంగపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన బడే నాగజ్యోతి

**మంగపేట, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, పలు కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తిమ్మంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు ముప్పారపు సందీప్ నూతనంగా ఏర్పాటు చేసిన "సందీప్ మినరల్ వాటర్ ప్లాంట్"ను నాగజ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కమలాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజర్ల శ్రీను--సత్తెమ్మ దంపతుల కుమార్తె శ్రీజ వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. నర్సాయిగూడెంకు చెందిన వాసం లక్ష్మి, మల్లూరుకు చెందిన పాయం లక్ష్మయ్య, గుండెబోయిన రాములమ్మ, సంగంపల్లికి చెందిన వేములమాడ మాణిక్యమ్మ, దోమెడకు చెందిన బీజ్జ నవ్య కుమారుడి మృతి పట్ల సంతాపం తెలిపారు. బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సొసైటీ చైర్మన్ తోట రమేష్ తండ్రి వీరయ్య మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు.







మల్లూరుకు చెందిన చిట్యాల శ్రీనివాస్ శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యం గురించి విచారించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ, ప్రజలు మరియు కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం తన బాధ్యత అని, అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో బిఆర్ఎస్ పార్టీ మంగపేట మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ, గుండేటి రాజుయాదవ్, నూతిలకంటి ముకుందం, సొసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరం సంతోష్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, ముసలయ్య, సోయం ఈశ్వర్, కొప్పుల మాణిక్యం, పుల్లారావు, జిల్లా నాయకులు చిలకమర్రి రాజేందర్, జగదీష్, దంతనపల్లి నరేందర్, గాదె శ్రీనివాస్ చారి, సొసైటీ డైరెక్టర్ అచ్చ సత్యనారాయణ, మహిళ నాయకురాలు కాటూరి సుగుణ, పార్టీ నాయకులు చల్లగురుగుల తిరుపతి, గుండారాపు రమేష్, కోరం నర్సింహులు, ఘట్టో పజాల సత్యం, కేక్కం జగదీష్, జాడి రాంబాబు, గోపాల్, సూరయ్య, వెంకటేష్, మంచాల నరేందర్, యూత్ నాయకులు,గౌని రమేష్, నాగ, సుధీర్, ఎల్పి లక్ష్మణ్, నరేష్, రాజేష్, అజ్జు, సోహెల్ పాషా, కుమార్ స్వామి, మహేష్, విజేయ్, నగేష్,పాయం శ్రీను, కుడుముల జయంత్, బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు కొమరం సిద్దు, సోషల్ మీడియా వారియర్స్ బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి, కిషోర్, చిలకమర్రి రాజేందర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడిగా గండ్ర నవీన్ ఏకగ్రీవంగ ఎన్నిక





**రఘునాథపల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** మున్నూరు కాపు మండల నూతన కార్యవర్గం ఎన్నికను ఆదివారం మండలకేంద్రంలోని కంచనపల్లి రోడ్ లో మాజీ మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు ఆకుల ఆంజనేయులు ఆధ్వర్యంలో తన వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేయగా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు నల్గొండ మహేందర్ పాల్గొని మండల మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా రఘునాథ పల్లి గ్రామానికి చెందిన గండ్ర నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, మున్నూరు కాపు సంఘం మండల ఉపాధ్య క్షులుగా ఆకుల శ్రీనివాస్, ఎలిశెట్టి రమేష్,ప్రధాన కార్యదర్శిగా అంగిరేకుల సారయ్య, కోశాధికారిగా ఎల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన పర్వత యుగంధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు నల్గొండ మహేందర్ మాట్లా డుతూ.మండలం లో మున్నూరు కాపు కులస్తు లందరినీ ఏకం చేస్తూ సంఘం బలోపేతానికి, మున్నూరు కాపు కులస్తుల సంక్షేమానికి నూతన కార్యవర్గం నిరంతరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు గండ్ర నవీన్, నూతన కార్యవర్గంతో కలిసి మాట్లాడుతూ. తమపై ఎంతో నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన మున్నూరు కాపు సంఘం నాయకత్వానికి,సంఘం సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మున్నూరు కాపు సంఘం బలోపేతం కొరకు సంఘ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ, సామజిక సేవ కార్యక్రమాలతో ముందుకు సాగుతామని అన్నారు. మున్నూరు కాపు సమాజంలోని యువత, విద్యార్థులు,మహిళలు, నిరుపేద కుటుంబాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన సమ యంలో వారికి అండగా నిలు స్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మున్నూరు కాపు సంఘం నాయకులు,సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులు,వివిధ గ్రామాల ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడి పరామర్శ



**దామెర, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** దామెర మండలం ఊరుగొండ గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు నానమ్మ బొల్లు కమలమ్మ(94) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఊరుగొండలో బాధిత కుటుంబ సభ్యులను రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబ సభ్యులకు 'రెడ్డి సంక్షేమ సంఘం' అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయనతో పాటు పరామర్శించిన వారిలో జిల్లా నాయకులు దాసరి కేశవరెడ్డి, రాగిడి రవీందర్ రెడ్డి, కంది గోపాల్ రెడ్డి, రాగిడి కిరణ్ రెడ్డి ఉన్నారు.

## టౌన్ ప్రెసిడెంట్‌గా రాము ఎన్నిక

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింతకుంట్ల సదానందం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 23 ప్రజా జ్యోతి :** మహాదేవపూర్ మండల టౌన్ అధ్యక్షులుగా చింతకుంట్ల రామును మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన నిర్మాణంలో భాగంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నూతన నిర్మాణం ఎంతో కీలకంగా మారబోతుందని మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింతకుంట్ల సదానంద అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి చింతకుంట్ల సాయి, కోశాధికారి కొలుగూరి శ్రీకాంత్, సీనియర్ నాయకులు వేములూరి జక్కయ్య , చకినారపు తారక్ చందు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 ప్రజాజ్యోతి :** అక్రమంగా డంప్ చేసిన పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం నిర్వహించిన తనిఖీల్లో కేయూసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మధు తండా శివారులో పాత మూసివేసిన షట్టర్ గదిలో నిల్వ చేసిన 152 బస్తాల (77.70 క్వింటాళ్లు) పీడీఎస్ బియ్యాన్ని అధికారులు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం దాడి చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకుంది. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ.2,71,950 ఉంటుందని అధికారులు తెలిపారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించిన నీరొప్పగర్ తండాకు చెందిన భూక్య తరుణ్ కుమార్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం కేయూసీ పోలీసులకు అప్పగించారు. ఈ దాడిలో ఏసీపీ ఏ.మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ కె.శ్రీధర్, ఎస్ఐ వీరస్వామి, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 ప్రజాజ్యోతి :** పేద కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ మాలగుట్ట పరిసర ప్రాంతాల్లో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానికంగా పర్యటించి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. అవసరమైన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి పంపించాలని సూచించారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గంజి శ్రీనివాస్ రెడ్డిను ఎమ్మెల్యే అభినందించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనందించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

### ఎమ్మెల్యే నాయిని దంపతులు..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 ప్రజాజ్యోతి :** హనుమకొండ స్నేహనగర్, ఎన్జీవోస్ కాలనీ రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఆయన సతీమణి నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.

ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించడంలో ఆలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి) : పెరికేటి శ్రీనివాస చారి కుమార్తె పెరికేటి మౌనిక–అభిలాష్‌ల వివాహ వేడుకకు దేవరకొండ మాజీ శాసనసభ్యులు నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదికపై నూతన వధూవరు



లను ఆయన ఆశీర్వదించారు. వారు జీవితాంతం సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, తన హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వివాహ మహోత్సవంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, కౌన్సిలర్ పొట్ట మురళి, సర్పంచ్ రమావత్ తులసిరామ్, రామావత్ ఉమెందర్ కుమార్, రమావత్ శ్రీను, బొడ్డుపల్లి కృష్ణ, వడత్య బాలు, వాజిద్ పాషా, ముదిగొండ హరిదాస్, బొడ్డుపల్లి సైదులు, పరిపూర్ణ చారి మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను దీవించారు.

## బీజేపీ మోర్చాల్లో ఇద్దరికి కీలక బాధ్యతలు

### అనంతు గురువయ్య గౌడ్, కాంపాటి రాజు నియామకం

గరిడేపల్లి,ఆగస్టు 23(ప్రజా జ్యోతి): బీజేపీ సూర్యాపేట జిల్లా మోర్చా ల్లో గరిడేపల్లి మండలానికి చెంది న ఓబీసీ మోర్చా జిల్లా ఐటీ కన్వీనర్‌గా అనంతు గురువయ్య గౌడ్,ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గా కాంపాటి రాజును నియమిం చారు.ఈ సందర్భంగా అనంతు గురువయ్య గౌడ్ మాట్లాడుతూ తనకు అప్పగించి న బాధ్యతను సమర్థ వంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతా నికి కృషి చేస్తానన్నా రు.ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను బీజేపీ వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తానని తెలిపారు.కాంపాటి రాజు మాట్లా డుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ మోర్చా బలోపేతానికి,ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.ఇద్దరి నియామకాలపై పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.



## కామ్రేడ్ నవీన్‌కు విప్లవ జోహార్లు

### వెలిదండలో ఘనంగా అంత్యక్రియలు

గరిడేపల్లి,ఆగస్టు 23(ప్రజా జ్యోతి): వెలిదండ గ్రామంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కామళ్ల నవీన్ అంత్యక్రియలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు అధ్యక్షతన సంతాప సభ జరిగింది.సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ





రాష్ట్ర కార్యదర్శి పి.సూర్యం మాట్లాడుతూ చిన్న వయసు నుంచే విప్లవ రాజకీయాల్లో కొనసాగిన నవీన్,పీడిత ప్రజలు, కార్మికుల హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడారని కొని యాడారు.అనేక నిర్బంధాలు, కేసులు,చిత్రహింసలను ఎదుర్కొంటూ ఈ ప్రాంతం లో కార్మిక ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు.నవీన్ మృతి పార్టీకి, కార్మిక ఉద్యమానికి తీరని లోటని పేర్కొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర,జిల్లా నాయకులు,ఐఎఫ్‌టీయూ నాయకులు,కార్యకర్తలు, కార్మికులు,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని నివాళులర్పించారు. అరుణోదయ కళాకారులు విప్లవ గీతాలు,డప్పు చప్పుళ్లతో నివాళులర్పించారు.

## రైతు సేవలో పీఏసీఎస్‌లు ముందుండాలి

### - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి): భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని భూదాన్ పోచంపల్లి, జూలూరు మండలాలకు చెందిన నూతన పీఏసీఎస్ పాలకవర్గాలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశాయి. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు అవసరమైన సేవలు అందించడంలో పీఏసీఎస్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సహకార సంఘాలను మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు పాలకవ





ర్గాలు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. పీఏసీఎస్‌ల అభివృద్ధి, రైతుల సంక్షేమానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పీఏసీఎస్‌ల అభివృద్ధి, రైతులకు మెరుగైన సేవలు, సహకార రంగం బలోపేతం తదితర అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. కార్యక్రమంలో పోచంపల్లి పీఏసీఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ కొట్టం కరుణాకర్‌రెడ్డి, జూలూరు పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి, వైస్ చైర్మన్ రమేష్‌గౌడ్, పోచంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగూరి పాండు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వైజాగ్ కరాటే పోటీలలో హరివర్ధన్ గౌడ్ హ్యాట్రిక్ విజయం

### మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అభినందనలు

దేవరకొండ,ఆగస్టు 23,( ప్రజా జ్యోతి ) : విశాఖపట్నం (వైజాగ్) వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక కరాటే పోటీలలో దేవరకొం





డకు చెందిన యువ కరాటే క్రీడాకారుడు హరివర్ధన్ గౌడ్ అద్భుత ప్రతిభ కనబరిచి వరుసగా మూడోసారి బంగారు పతకం (గోల్డ్ మెడల్) కైవసం చేసుకున్నారు. దేవరకొండ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ వి. అంజిగౌడ్ తనయుడైన హరివర్ధన్ గౌడ్, ఈ హ్యాట్రిక్ విజయంతో నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచారు.విశాఖపట్నంలో జరిగిన ముగింపు వేడుకల్లో ప్రముఖ సినీ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా హాజరై, హరివర్ధన్ గౌడ్‌కు తన చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రశంసలు: వరుసగా గోల్డ్ మెడల్స్ సాధించి హ్యాట్రిక్ కొట్టిన హరివర్ధన్ గౌడ్‌ను దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హరివర్ధన్ గౌడ్ కరాటే రంగంలో సాధిస్తున్న విజయాలు దేవరకొండ నియోజకవర్గానికే వన్నె తెచ్చాయని కొనియాడారు. కఠినమైన శిక్షణ, పట్టుదలతోనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని, రానున్న రోజుల్లో హరివర్ధన్ మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించి దేవరకొండ నియోజకవర్గం పేరును దేశవ్యాప్తంగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వి. అంజిగౌడ్, క్రీడా అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొని హరివర్ధన్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు, పేదలకు తీవ్ర అన్యాయం

### మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ధ్వజం

దేవరకొండ, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి) : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు, ముఖ్యంగా రైతాంగానికి గోస తప్పడం లేదని దేవరకొండ మాజీ శాసనసభ్యులు నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమ పాలనకు, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ పెద్దన్నలా మారి, పెళ్లైన నెల రోజుల్లోపే 'కల్యాణ లక్ష్మి ', 'షాదీ ముబారక్' ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల చేతుల్లో పెట్టేవారని గుర్తు చేశారు. కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెళ్లై రెండేళ్లు గడుస్తున్నా కల్యాణ లక్ష్మి నిధులను విడుదల చేయకుండా పేద కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.రైతులకు నిరంతర ఉచిత



విద్యుత్, పుష్కలంగా సాగునీరు అందించి వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్ గారిదేనని రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. నేడు కరెంట్ కోతలు, సాగునీటి కొరత, మరియు అరకొర పథకాల అమలుతో రైతులు ఆందోళన చెందుతున్నారని, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.రాష్ట్రంలో మళ్లీ సంక్షేమ పాలన రావాలన్నా, ప్రజలు ప్రశాంతంగా జీవించాలన్నా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావడం ఖాయమని, ప్రజలంతా కేసీఆర్ గారిని మళ్లీ గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మూసి పరివాహక ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య

రామన్నపేట ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి) రామన్నపేట మండలంలోని మూసి పరివాహక ప్రాంతానికి మూసీ నీటికి బదులుగా గోదావరి జలాలను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు ఆగస్టు 29 నుండి 30 వరకు జరిగే సిపిఎం పాదయాత్ర ఇందిరా పార్కు వద్ద మహాధర్నాల ను విజయవంతం చేయాలని కోరుతూ రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రామన్నపేట మండలంలోని రైతులకు సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మూసీ నీటికి బదులుగా గోదావరి జలాలను అందించాలని,పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆగస్టు 29,30,31 తేదీలలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల సాధనకై జరిగే సిపిఎం జిల్లా పాదయాత్ర ఇందిరా పార్కు వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలని పాదయాత్రలో రైతులు, ప్రజలు,





ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, అలాగే ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్ మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ శాఖ కార్యదర్శి నాగటి లక్ష్మణ్ సిపిఎం గ్రామ శాఖ నాయకత్వం బండ జగన్మోహన్ రెడ్డి, నేమనంది లింగయ్య, బోయిని మల్లేష్, గోగు లింగస్వామి,నాగటి ఉపేందర్, బోయిని రామచంద్రం, ఆవుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇరువై ఏళ్లకు...అపూర్వ కలయిక...ఆత్మీయ పలకరింపు

నిడమనూరు, ఆగష్టు 23(ప్రజాజ్యోతి) : నిడమనూరు మండల కేంద్రంలోని గత నిడమనూరు జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలలో2005 – 2006 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఇరువై ఏళ్లకు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూలు చల్లుతూ వేదిక పైకి సగౌరవంగా వేదికపైకి సాధారణంగా ఆహ్వానించారు.ఇరువై ఏళ్లకు విద్యార్థులందరూ ఒకచోట కలవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ అలనాటి అల్లరి రోజులను గుర్తు చేసుకుంటూ బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు.పాఠశాల ప్రాంగణమంతా తిరిగి చూసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తించుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. తమ కళ్ళముందే చిన్న మొక్కలుగా ఉన్న విద్యార్థులు పెరిగి పెద్దయి వృక్షాలుగా ఎదిగి ఉన్నత స్థాయికి ఎదిగి తను ముందట కనిపిస్తుంటే మనసంత ఆనందంతో నిండిపోయిందని గురువులంతా ముక్తకంఠంతో హర్షం వ్యక్తపరిచారు.మా విద్యార్థులు ఏ స్థానంలో ఉన్న ఉన్నతంగా రాణించి జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల నాటి ప్రధానోపాధ్యాయుడు చిన్నపాక వెంకటేశ్వర్లు, పిటిలు అంజయ్య,అక్కయ్య, ఉపాద్యాయులు రాణి , చంద్రమౌళి , కంప్యూటర్ శ్రీను, విద్యార్థిని,విద్యార్థులు శ్రీశైలం , రాజశేఖర్, వీసాల గౌవర్ధన్,మధు,అంబేద్కర్, రాంబాబు,మారయ్య,పి.శంకర్ ,బికొండల ,హరికృష్ణ , మట్టయ్య ,శంకర్ ,వెంకన్న, లక్ష్మణ్ ,శంకర్ ,నరేందర్ రెడ్డి ,కరుణకర్ ,మహేష్, తదితరులు పాల్గొన్నారు

## కాటమయ్య కిట్లతో సంపూర్ణ రక్షణః ఊట్కూరు సర్పంచ్ కురుమేటి వసుమతి నరసింహ

నిడమనూరు, ఆగష్టు 23 (ప్రజాజ్యోతి ) కల్లుగీత కార్మికులకు తాటి చెట్టు ఎక్కే సమయంలో కాటమయ్య కిట్లు ఎంతో రక్షణ కల్పిస్తాయని ఊట్కూరు సర్పంచ్ కురుమేటి వసుమతి నరసింహ్మ అన్నారు.ఆదివారం ఊట్కూరు గ్రామంలో రైతు వేదిక వద్ద గీత కార్మికులకు ఊట్కూరు సర్పంచ్ కురుమేటి వసుమతి నరసింహ్మ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ విజయకుమార్ గౌడ్ లు కలిసి కాటమయ్య రక్షక కవచం కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటమయ్య రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్ల పైకి వెళ్ళేటపడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కల్లు గీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎక్కే గీత కార్మికు లందరినీ గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని తెలిపారు. కాటమయ్య రక్షక కవచ కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా లేదా చూడాలని,ఈ కిట్ల వినియోగం వల్ల



కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రమేశ్ , రవి, శ్రీనయ్య, మాజీ ఎంపీటీసీ సంతృప్తిని సంధ్యానరేందర్, వెంకన్న, జానయ్య, నరేష్ , తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి

### - రాజయోగిని శకుంతల

మిర్యాలగూడ, ఆగస్టు 23,( ప్రజాజ్యోతి ): రక్తదానం చేసి ప్రాణాలు నిలిపే ప్రాణదాతలు కావాలని, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం అందరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని బ్రహ్మకుమారి సంస్థ రాజయోగిని శకుంతల కోరారు.





రాజయోగిని ప్రకాశమని పుణ్యతిథి సందర్భంగా ఈదులగూడెం బ్రహ్మకుమారి సంస్థ ఆవరణలో ఆదివారం రక్తదాన శిబిరం ను ఆమె ప్రారంభించి మాట్లాడారు.రక్తదానం తో అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రాణదానంచేయవచ్చని అన్నారు.ఈ కార్యక్రమం లో రామ్మోహన్,ప్రకాష్, ప్రసాదరావు,మదన్, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## సబావత్ బొడ్డు మృతి బాధాకరం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, ఆగస్టు 23,( ప్రజా జ్యోతి ) : చందంపేట మండలం వెంకట్ నాయక్ తండాకు చెందిన సబావత్ బొడ్డు మృతి చెందడం పట్ల దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని, అశ్రు నివాళులను



ప్రకటించారు.ఆదివారం వెంకట్ నాయక్ తండాలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే, మృతుడు సబావత్ బొడ్డు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... బొడ్డు మృతి వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కష్టసమయంలో బాధిత కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రమావత్ మోహన్ కృష్ణ, కేతావత్ శంకర్ నాయక్, వడత్య బాలు, రమావత్ శోభన్, నాగిళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడువారిన చెట్టులా... ఎస్సీ కార్పొరేషన్...!

### 1000 కోట్లు కేటాయించి కార్పొరేషన్ కు జీవంపోయాలి

### దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి

మిర్యాలగూడ, ఆగస్టు 23,( ప్రజాజ్యోతి ): దళితుల సంక్షేమం కోసం1974లో ఏర్పడిన ఎస్సీ కార్పొరేషన్ ను గత టిఆర్ఎస్ ప్రభుత్వం,నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేశాయని, అనేక మంది దళిత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ నేడు నిరుపయోగంగా మారిందని అది మోడువారిన చెట్టు లా, తలలేని మొండెంలా పడిఉందని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారంగా ఎస్సీ కార్పొరేషన్ కు 1000 కోట్ల రూపాయలు కేటాయించి ఎస్సీ కార్పొరేషన్ కి జీవం పోయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం





(కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారంమిర్యాలగూడలో నిర్వహించిన కెవిపిఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరుశు రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాజీవ్ యువశక్తి పేరిట 16 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారని ఏ ఒక్కరికి రుణం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ బడ్జెట్ లేకపోవడంతో విడుదల కావడం లేదన్నారు. గతంలో కేవలం రెండు రకాల పథకాలు మాత్రమే కేటాయించి దానిని నీరుగార్చారన్నా రు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలు దళిత నిరుద్యోగులకు ఉపాధి కల్పించింద న్నారు. గతంలో సుమారు 100 రకాల స్కీములు అమలు చేయబడ్డవని, ప్రస్తుతం బడ్జెట్ లేమితో ఎస్సీ కార్పొరేషన్ విలవిల లాడుతుందన్నారు. తక్షణమే 1000 కోట్ల రూపాయలు కేటాయించి ఎస్సీ కార్పొరేషన్ కు జీవం పోయాలన్నారు. దళితులకు సంస్కరణ చట్టం అనంతరం అసైన్డ్ భూములు కేటాయించారని ఆ భూములకు పట్టాలు లేకపోవడంతో అమ్మకం, కొనుగోళ్లకు అవకాశం లేకుండా పోయిందన్నారు. సేద్యం చేసుకోవడానికి అవకాశం లేదన్నారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు రైతు బీమాలకు దళితులను అనర్హులుగా చేశారని ఆరోపించారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతువేదికలు, చెత్త డంపింగ్ యార్డుల పేరిట దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములనుబలవంతంగా లాక్కుందని విమర్శించారు. చేవెళ్ల డిక్లరేషన్ లో రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీ మేరకు అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి సేద్యానికి అన్ని రకాల సబ్సిడీలతో కూడిన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అసైన్డ్ భూముల పట్టాల కోసం అన్ని సామాజిక తరగతులను కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతా మన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసుల ఎక్స్ గ్రేషియోలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహితులకు రావాల్సిన పెండింగ్ ప్రోత్సాహకాలను వెంటనే విడుదల డిమాండ్ చేశారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితి ఏర్పడుతున్నం దున దళితులు, పేదలకు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోడిరెక్క మల్లయ్య,జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య, బొంగరాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 31న నిజామాబాద్‌లో పంచ జన్య సంకల్ప సభ విజయవంతం చేయండి



**ఇందల్వాయి (ప్రజాజ్యోతి) ఆగస్టు. 23** ఇందల్వాయి: మండల కేంద్రంలోని గన్నారం చౌరస్తా వద్ద టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బంజారా సేవా నాయకులు, అమ్మలు, అక్కచెల్లెళు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆగస్టు 31న నిజామాబాద్‌లో నిర్వహించనున్న పంచ జన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని



మండల నాయకులు పిలుపునిచ్చారు. నిజామాబాద్ కోడలు కవిత ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సభలో ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం, తెలంగాణ రక్షణ, సేవ వంటి అంశాలపై ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లే విధంగా చర్చ జరగనుందని నాయకులు తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ప్రజా సమస్యలు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై తమ మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి సభకు పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించేలా ఏర్పాట్లు చేయాలని నాయకులు సూచించారు. అనంతరం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నవీన చారి ప్రేమ్ దాస్. కుంట వరుణ్ నరేష్. మోహన్ నాయక్. జి రవి నాయక్. కే దేవి దాస్. ఏం రతన్ జిల్లా నాయకులు పాల్గొన్నారు

### సీఎం పర్యటన అడ్డుకోవడం అంటే తెలంగాణ

## అభివృద్ధిని అడ్డుకోవడమే: ఎమ్మెల్యే భూపతి రెడ్డి

● మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వ్యాఖ్యలు



**నిజామాబాదు రురల్ (ప్రజా జ్యోతి )23** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా అడ్డుకుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆరోపించారు. ఆదివారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డిలతో కలిసి మీడియాతో మాట్లాడారు. సీఎం పర్యటనను అడ్డుకోవడం అంటే ముమ్మాటికి తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే అని అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందో అని భయపడి బీజేపీ పన్నిన రాజకీయ కుట్రగా దీనిని అభివర్ణించారు. 2047 రైజింగ్ తెలంగాణ దిశగా బృహత్తరమైన ఆలోచనతో తెలంగాణ ముందుకు వెళ్తుంటే ఓర్వలేక బీజేపీ అడ్డుకుంటుందని విమర్శించారు.

## రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి జయంతి వేడుకలు

● ఇస్రోజీవాడి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు

● సేవలను స్మరించుకున్న సంఘం సభ్యులు



**పకొమారెడ్డి టౌన్ ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)** ప్రముఖ సామాజిక సేవకుడు, విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మహనీయుడు శ్రీ రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి జయంతి వేడుకలను కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సామాజిక సేవలు, విద్యా రంగానికి అందించిన ప్రోత్సాహం, సమాజ అభ్యున్నతికి చేసిన కృషిని సంఘం సభ్యులు స్మరించుకున్నారు. రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి సమాజంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, ముఖ్యంగా యువత విద్యావంతులై ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారని సభ్యులు పేర్కొన్నారు. ప్రజా సేవకు అంకితమై పనిచేసిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి, యువతకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. కేవలం జయంతి వేడుకలకే పరిమితం కాకుండా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా నిజమైన నివాళి అర్పించగలమని పేర్కొన్నారు. యువతలో విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించేందుకు సంఘం తరఫున మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇస్రోజీవాడి గ్రామంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు చెన్నాల రాజేశ్వర్ రెడ్డి, నరాల పద్మారెడ్డి, లక్ష్మారెడ్డి, రవేందర్ రెడ్డి, మల్లారెడ్డి, అనిల్ రెడ్డితో పాటు సంఘం సభ్యులు, గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి సేవలను కొనియాడుతూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. గ్రామంలో జయంతి వేడుకలను ఐక్యంగా నిర్వహించడం ద్వారా రెడ్డి సంఘం సభ్యులు తమ సంఘీభావాన్ని చాటుకున్నారు. భవిష్యత్‌లో కూడా సమాజ సేవ, విద్యాభివృద్ధి, యువత ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని సభ్యులు తెలిపారు. రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి ఆశయాలు, సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.

### పోలీస్ యూనియన్ సర్కిల్‌లో కిరణ్ గౌడ్‌కు అవకాశం




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఆగస్టు 23** ఇందల్వాయి: ఇందల్వాయి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పి. కిరణ్ గౌడ్ నిజామాబాద్ పోలీస్ యూనియన్ సర్కిల్‌లో సభ్యుడిగా ఎంపిక కావడం పట్ల పోలీసు సిబ్బంది, సహచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయి పోలీస్ యూనియన్ పదవికి ఎంపికయ్యే అవకాశం దక్కిన నేపథ్యంలో అధ్యక్ష పదవిని దక్కించుకోవాలనే ఆకాంక్షను కిరణ్ గౌడ్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది, తోటి ఉద్యోగులు తనకు సహకరించి, ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని కిరణ్ గౌడ్ తెలిపారు. ఆయన ఎంపిక పట్ల పలువురు సహచరులు అభినందనలు తెలియజేశారు.

## కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో నేడు ప్రజావాణి

● ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి



**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 23 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో నేడు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) హేబ్సిబ రాణి తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని ఎంపీడీవో తెలిపారు. మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు కార్యక్రమానికి హాజరై ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించనున్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు, అవసరమైన పత్రాలతో కార్యక్రమానికి ఈ కార్యక్రమనికి అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని తెలిపారు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సమస్యలను అధికారులకు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక వసతులు, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, పింఛన్లు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించే ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని అధికారులు తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై తమ సమస్యలను అధికారులకు వివరించే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తుందని ఎంపీడీవో హేబ్సిబ రాణి పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె కోరారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, వివిధ శాఖల అధికారులు సమయానికి హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించాలని సూచించినట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో హేబ్సిబ రాణి కోరారు.



### బాలాజీ అనురాధ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో

## ఎమ్మెల్యే సంజీవరెడ్డిని కలిసిన జర్నలిస్టు ప్రతినిధులు




**కల్హే ర్. 23.ఆగస్టు. ప్రజా జ్యోతి** నారాయణఖేడ్: బాలాజీ అనురాధ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్, సతీష్ తివారి, నారాయణఖేడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ఖైసర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ప్రారంభం కావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయంకి డమరుకం అందజేత

– కమ్మరి వేమాచారి



**హత్నూర 23 ఆగస్టు (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని సాదుల నగర్ గ్రామంలో లో ఆదివారం నాడు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంకి సుమారు 22 వేల రూపాయలు విలువచేసే డమరుకాని అందజేశారు. ఈ సందర్భంగా కమ్మరి వేమచారి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ ఆంజనేయ స్వామి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు స్వామికి రాబోయే రోజుల్లో తన వంతుగా మరిన్ని కార్యక్రమాలు చేపడతానని వేమచారి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు



## జిల్లా కేంద్రాల్లోనే 90 శాతం వైద్య చికిత్సలు

– ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తున్నాం – మంత్రి దామోదర్ రాజనర్సింహ

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 23:** జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య చికిత్సలకు అవసరమైన సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన బాలాజీ అనురాధ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డితో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నారాయణఖేడ్ ప్రాంత ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన నిర్వాహకులను మంత్రి అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు సమీపంలోనే అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. జిల్లా స్థాయిలోనే అధిక శాతం వైద్య చికిత్సలు అందేలా ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్, ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి, డాక్టర్ కే. శ్రీధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




















## కలం సైనికుడి అకాల మరణం.. గొల్ల రమేష్‌కు కన్నీటి వీడ్కోలు..

### - గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ అకాల మృతి



తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 23: మనోహరాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గొల్ల రమేష్ ఆదివారం గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో ఉమ్మడి తూప్రాన్-- మనోహరాబాద్ ప్రాంత జర్నలిస్టు వర్గాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. రమేష్ అకాల మరణవార్తతో తోటి పాత్రికేయులు దిగ్భ్రాంతికి గురయ్యారు. రమేష్ భౌతికకాయాన్ని పలువురు సీనియర్ పాత్రికేయులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మన కర్తవ్యం ఎడిటర్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ ఆధ్వర్యంలో పాత్రికేయులు నివాళులర్పించి, రమేష్‌తో తమకున్న అనుబంధాన్ని, ఆయన జర్నలిజం ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రమేష్ మృతి జర్నలిజం రంగానికి తీరని లోటని, నిబద్ధతతో పనిచేసే సీనియర్ పాత్రికేయుడిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. అనంతరం రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పాత్రికేయులు వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఉమ్మడి తూప్రాన్-- మనోహరాబాద్ ప్రెస్ క్లబ్ తరఫున గొల్ల రమేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఆర్. శివశంకర్ గౌడ్, తీగుళ్ల నాగరాజు, భాస్కర్ గౌడ్, రామస్వామి, మచ్చ యాదగిరి, శివ కృష్ణ గౌడ్, పెద్దిగారి నగేష్, నవీన్, చందు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పట్టణానికి కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు రాక



మెదక్ (ప్రజా జ్యోతి) తేదీ. 24-08-2026 సోమవారం నాడు ఉదయం11-00 గంటలకు మెదక్ పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్ లో పి ఏ సి ( రాజకీయ వ్యవహారాల కమిటీ) ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశం కలదు. ఈ సమావేశానికి శ్రీ మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షులు, దామోదర్ రాజనర్సింహ ఆరోగ్యశాఖ మంత్రివర్యులు, లివివేక్ వెంకటస్వామి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, మెదక్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ మైనంపల్లి రోహిత్ పార్లమెంట్ సభ్యులు శ్రీ సురేష్ షెట్కర్ శాసనసభ్యులు పి సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొననున్నారు. మోటార్ సైకిల్ ర్యాలీ : పట్టణంలోని వెల్కమ్ బోర్డు ( నర్సాపూర్ రోడ్ ) నుండి వినాయక ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కావున మున్సిపల్ చైర్ పర్సన్ ,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ వైస్ చైర్మన్,మాజీ కౌన్సిలర్ లు,కోఫ్షన్ సభ్యులు, యువజన, మహిళా అన్ని రకాల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రతి ఒక్కరూ హాజరు కాగలరని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది.

### ఆదివారం పురస్కరించుకొని భక్తజనసంద్రంగా

## మారిన ఎడపాయల వన దుర్గ భవాని మాత ఆలయం



మెదక్ (ప్రజాజ్యోతి) తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరొందిన ఏడుపాయల శ్రీ వన దుర్గ భవాని మాత ఆలయం ఆదివారం భక్తజన సందోహాశితో కిటకిటలాడింది తెల్లవారుజామున నుండే జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఏడుపాయలకు తరలివచ్చారు



మంజీరా నది తీరంలో పుణ్య స్నానాలు ఆచరించి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్ లో బార్లు తీరారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయానికి భక్తుల రద్దీ మరిత పెరిగింది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు కోరికల నెరవేరిన భక్తులు అమ్మవారికి ఒడిబియాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు సంతానం కోసం ఎదురుచూస్తున్న పలువురు దంపతులు సంతానగుండంలో స్నానాల ఆచరించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ పూజారులు పార్థీవ శర్మ శంకర్ శర్మ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి ప్రతాపరెడ్డి సాయిబాబా నరేష్ మహేష్ యాదగిరి దీపక్ రెడ్డి బలరాం తదితరులు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దివ్యాంగుల కోసం యూడీఐడీ ప్రత్యేక శిబిరాలు



మెదక్ (ప్రజాజ్యోతి ) దివ్యాంగుల కోసం నిర్వహించనున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డు ( యు డి ఐ డి ) ప్రత్యేక శిబిరం తేదీలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు వెల్లడించారు. గతంలో ఆగస్టు 26న తేది శిబిరం నిర్వహించనున్నట్లు ప్రకటించగా, ఆ రోజున మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవు ఉండటంతో ఈ శిబిరాన్ని ఆగస్టు 25వ తేదీకి మార్చినట్లు తెలిపారు. ఆగస్టు 25వ తేదీన మెదక్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ( జి జి హెచ్ )లో దివ్యాంగుల కోసం ప్రత్యేక యు డి ఐ డి క్యాంపును నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. శిబిరానికి అవసరమైన ఏర్పాట్లను సంబంధిత అధికారులు చేపడుతున్నారని పేర్కొన్నారు. నూతన చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో, ఇప్పటివరకు యు డి ఐ డి ధ్రువీకరణ పత్రం పొందని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసరావు సూచించారు. అర్హులైన దివ్యాంగులు ఆగస్టు 24వ తేదీ సాయంత్రం వరకు మీ సేవా కేంద్రాల్లో యు డి ఐ డి కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## 300 గ్రాముల పౌడర్ స్వాధీనం

### తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తి.. అదుపులోకి తీసుకున్న పోలీసులు

మెదక్ (ప్రజాజ్యోతి) మెదక్ జిల్లా తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో 300 గ్రాముల పాపిషా పౌడర్ స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పదంగా వెళ్తున్న వాహనాలను తనిఖీ చేస్తుండగా ఈ పౌడర్ గుర్తించినట్లు సమాచారం. ఈ ఘటనలో ఛత్తీస్గడ్ కు చెందిన కార్తీక్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న పౌడర్‌కు సంబంధించిన వివరాలు, దాని తరలింపు వెనుక ఉన్న కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. టోల్ ప్లాజాల వద్ద వాహనాల తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని పోలీసులు తెలిపారు. అక్రమంగా మాదక పదార్థాలు లేదా ఇతర నిషేధిత వస్తువుల రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# వర్షాలు సమృద్ధిగా కురవాలి

★ ముత్యాల నల్ల పోచమ్మ తల్లినికి ప్రత్యేక పూజలు ★ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి





నంగునూరు, ఆగస్టు 23ప్రజా జ్యోతి రైతుల సంక్షేమం, రాష్ట్ర వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు పుష్కలంగా పండాలని మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. ఆదివారం నాడు మండలం పరిధిలో ని మగ్దుంపూర్ గ్రామంలో గ్రామస్తులు నూతనంగా నిర్మించిన ముత్యాల నల్ల పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం సమృద్ధిగా వర్షాలు కురవాలని, చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండి సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముత్యాల నల్ల పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రతి రైతు కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలన్నారు.తెలంగాణ రైతన్నల కష్టమే మన కష్టం. రైతు పంట పండితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. ఈ వానాకాలంలో రైతులు ఎంతో ఆశతో పంటలు సాగు చేస్తున్నారు. వారికి అవసరమైన సమయంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాన్నారు. ప్రతి రైతు ఇంట సంతోషం వెల్లివిరియాలన్నదే మా ఆకాంక్ష" అని అన్నారు.వర్షాల విషయంలో రైతుల్లో ఆందోళన నెలకొన్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మహావరుణ యాగం నిర్వహించడం ఆధ్యాత్మిక విశ్వాసంతో పాటు రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోందని అన్నారు . వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలకు, సాగునీటి వనరులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందన సమృద్ధిగా వర్షాలు కురిస్తే చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండడంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని ఆయన అన్నారు. తద్వారా రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చి పంటలు పుష్కలంగా పండుతాయని పేర్కొన్నారు. రైతు ఆర్థికంగా బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. రైతులకు అండగా నిలిచేందుకు వ్యవసాయ శాఖ ద్వారా పంటల ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటలు, నీటి వినియోగం తదితర అంశాలపై అవసరమైన సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రైతు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది. రైతు పంటకు ప్రకృతి సహకరించాలి. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సమృద్ధిగా నీరు అందాలి. ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాకాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనగందుల యాదగిరి, రాగుల కనకయ్య, పాలేపు నర్సిములు, భాస్వరాజు రాములు, పాకాల భాస్కర్, కూసుంభ రాజేశం,జెల్ల పోచయ్య, జాప యాదగిరి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో ఫర్టిలైజర్ షాప్ యజమాని దౌర్జన్యం

★ బుక్ చేసుకున్న యూరియా అడిగినందుకు రైతుపై దాడి ★ దౌల్తాబాద్ జ్యోతి ట్రేడర్స్‌లో ఘటన

★ బుక్ చేసుకున్నా యూరియా అడుగుతే కొడతారా? ★ ఇదంతా అధికారుల నిర్లక్ష్యమే అంటున్న రైతులు




దౌల్తాబాద్, ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి ) అధికారుల నిర్లక్ష్యంతో ఫర్టిలైజర్ షాప్ యజమాని దౌర్జన్యం యూరియా కోసం బుక్ చేసుకున్న రైతు తనకు ఎరువులు ఇవ్వాలని కోరగా దౌల్తాబాద్‌లోని జ్యోతి ట్రేడర్స్ యజమాని కుమారుడు రైతుపై దాడి చేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. ఈ ఘటనపై బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. భూంపల్లి మండలం కూడవెల్లి గ్రామానికి చెందిన ఎనగంటి తరుణ్ వ్యవసాయ అవసరాల కోసం దౌల్తాబాద్‌లోని జ్యోతి ట్రేడర్స్‌లో యూరియాను బుక్ చేసుకున్నట్లు తెలిపాడు. బుక్ చేసుకున్న యూరియాను తీసుకునేందుకు దుకాణానికి వెళ్లి ఎరువులు ఇవ్వాలని కోరిన సమయంలో మాటామాటా పెరిగిందని ఈ క్రమంలో జ్యోతి ట్రేడర్స్ యజమాని కుమారుడు తనపై దాడి చేసి కొట్టినట్లు రైతు ఆరోపించాడు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో బుక్ చేసుకున్న ఎరువులు అడిగినందుకు తనపై దాడి చేయడం ఏమిటని తరుణ్ ప్రశ్నించాడు. వ్యవసాయ సీజన్‌లో యూరియా వంటి కీలక ఎరువుల కోసం రైతులు దుకాణాల వద్దకు వస్తుండగా వ్యాపారులు రైతులతో మర్యాదగా వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు. ఇదంతా అధికారుల నిర్లక్ష్యంతోనే రైతులపై ఫర్టిలైజర్ షాప్ యజమాని కుమారుడు దాడి చేశాడని రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇప్పటికైనా దౌల్తాబాద్ లో అధికారులు పరిశీల నిర్వహించి షాపు యజమానిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దౌల్తాబాద్ లో కొంతమంది ఫర్టిలైజర్ యజమానులు రైతులు బుక్ చేసుకున్న యూరియా ఇవ్వకుండా రైతులకు సర్వర్ బిజీ ఉందని రేపు రా ఎల్లుండి రా అని ఇబ్బందులు పెడుతూ చివరకు బ్లాక్ దందా కొనసాగిస్తున్నారని పలు రైతుల ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా దౌల్తాబాద్ లో అధికారులు చర్యలు చేపట్టి పలు షాపులపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అధికారులు స్పందించాలి..**

ఈ ఘటనపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని రైతులు కోరుతున్నారు. యూరియా బుకింగ్, సరఫరా వివరాలతో పాటు రైతుపై దాడి జరిగిందనే ఆరోపణలపై సమగ్రంగా విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పర్యవేక్షణ పెంచాలని కోరుతున్నారు.

## దుర్గయ్య కుటుంబానికి శ్రీనివాస్‌గౌడ్

### 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత



మెదక్ (ప్రజాజ్యోతి) పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సానిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి దుర్గయ్య ఆకస్మిక మృతితో ఆయన కుటుంబంలో విషాదం నెలకొంది. నిరుపేద కుటుంబానికి చెందిన దుర్గయ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్రంగా బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం నాగ్సానిపల్లి గ్రామానికి వెళ్లి దుర్గయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని, బాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. దుర్గయ్య మృతి ఆయన కుటుంబానికి తీరని లోటని అన్నారు. కష్టకాలంలో ఉన్న బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుటుంబానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. బాధిత కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అవసరమైన సహాయం అందించేందుకు ముందుంటామని భరోసా ఇచ్చారు.

## ఉచిత కోచింగ్ అర్హత పరీక్షకు విశేష స్పందన



సిద్ధిపేట,ఆగస్టు 23, (ప్రజాజ్యోతి): పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆధ్వర్యంలో అందించనున్న కేసీఆర్ ఉచిత శిక్షణ శిబిరంకు విశేష స్పందన లభించింది. ఉచిత కానిస్టేబుల్ శిక్షణ కోసం నిర్వహించిన అర్హత పరీక్షకు ఆదివారం వెయ్యికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. జగ్జీవన్ రామ్ భవన్‌లో నిర్వహించిన ఈ అర్హత పరీక్షకు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు తరలిరావడంతో సందడి నెలకొంది. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో అభ్యర్థులు పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ శిబిరం నిర్వాహకులు నరేష్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో మెరుగైన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆధ్వర్యంలో ఉచిత కానిస్టేబుల్ శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితులతో శిక్షణ పొందలేని ప్రతిభావంతులైన అభ్యర్థులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉద్యోగ సాధనకు ఉచిత శిక్షణను ఒక మంచి అవకాశంగా భావించి అభ్యర్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హత పరీక్ష ప్రక్రియ పూర్తయిన అనంతరం త్వరలోనే ఉచిత కానిస్టేబుల్ శిక్షణ తరగతులను ప్రారంభించనున్నట్లు తెలిపారు.



### నిరుపేద విద్యార్థులకు

## అండగా పద్మశాలి సంఘం



మిరుదొడ్డి, ఆగస్టు 23, (ప్రజాజ్యోతి ): పీజీ ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించిన నిరుపేద విద్యార్థికి ఆర్థిక పరంగా అండగా ఉంటామని పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్ భరోసా కల్పించారు. మిరుదొడ్డి కి చెందిన నిరుపేదలైన కొండ శ్రీనివాస్ మంజుల దంపతుల కూతురు జ్యోతి ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఎంట్రన్స్ పరీక్షలో రాష్ట్రస్థాయిలోనే ఐదవ ర్యాంకు సాధించింది. ఈ నేపథ్యంలో జ్యోతిని ఆదివారం పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యలో ప్రతిభను చాటే ప్రతి నిరుపేద విద్యార్థులకు పద్మశాలి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు సుతారి రమేష్, గడ్డం స్వామి, ప్రధాన కార్యదర్శులు గడ్డం ఆంజనేయులు, సుతారి ఆంజనేయులు, సోషల్ మీడియా ప్రతినిధులు మధు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా కౌన్సిలర్



చేర్యాల, ఆగస్టు 23(ప్రజాజ్యోతి): చేర్యాల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డుకు చెందిన మాచర్ల మహేష్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం, ఖాజా పరామర్శించారు. మహేష్ కుటుంబానికి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం, 5 కిలోల వంట నూనెను అందజేశారు. ఈ ప్రజా ప్రభుత్వంలో వితంతు పింఛన్ త్వరగా వచ్చేలా కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో కూడా ఆ కుటుంబానికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగరావు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, బుట్టి యాదగిరి, పచ్చిమండ్ల వెంకటయ్య గౌడ్, మాచర్ల వెంకట్, అంబటి అంజయ్య, తుమ్మలపల్లి సంతోష్, మాచర్ల అంజయ్య,బాబు తదితరులు ఉన్నారు.

## మైనార్టీ మహిళల అభివృద్ధికి పెద్దపీట

100% సబ్సిడీతో ఆర్థిక సాయం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల,ఆగస్ట్ 23,(ప్రజాజ్యోతి): మైనార్టీ మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఇందిరా మైనార్టీ మహిళా యోజన పథకం కింద మండల కేంద్రానికి చెందిన రేష్మ, షాబాన బేగంలకు 100 శాతం



సబ్సిడీతో మంజూరైన రూ.50 వేల చెక్కులను ఆదివారం అందజేశారు. మైనార్టీ మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోగురి భూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ నవదుర్గ సేవ సమితి నూతన కమిటీ ఎన్నిక

రాయికల్, ఆగష్టు 23 (ప్రజా జ్యోతి) శ్రీ నవదుర్గ సేవ సమితి 25వ ( సిల్వర్ జూబ్లీ) ఉత్సవ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ నవదుర్గ సేవ సమితి అధ్యక్షుడుగా శ్రీరాములు సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా గొల్లవత్తిని కృష్ణభరత్, ప్రధాన కార్యదర్శి భూర్ల గోపి, కోశాధికారి మోర చైతన్య, ప్రచార కార్యదర్శి మ్యాకల భాను సంయుక్త కార్యదర్శులుగా జోపువార్ మధు,మానాల రాము, సంయుక్త కోశాధికారులు అనుమల్ల సాయికృష్ణ,గట్టు నవీన్, సంయుక్త ప్రచార కార్యదర్శులు,ఆకు నర్సయ్య,రేగొండ వంశీకృష్ణ,నరంశెట్టి మనోజ్,కట్టెకొల రాజుకుమార్,సుంటిగికర్ భరత్,వాసం ఫణిదర్,సిరిపురం రవి,సంగ రాము,వాసం అరుణ్,తోట అన్వేష్,రాదం ధనుంజజయ్, గౌరవ సలహాదారులు గట్టు వినయ్,ముంజ సుజిత్,మాచర్ల మారుతి,బొమ్మకంటి నవీన్,ఎలిగేటి ఆనంద్,సాంబార్ శ్రీధర్,సాంబార్ రంజిత్,రాచ కొండ సురేష్,అంకం శ్రీకర్ లు మరియు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ ఈ సంవత్సరం సిల్వర్ జూబ్లీ కావున 25 వ సంవత్సర నవరాత్రులలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాలు అన్నీ కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలని నూతన కమిటీ నిర్ణయించింది.

## మున్నూరు కాపు సత్రంలో అదనపు గదులను ప్రారంభించిన విప్

వేములవాడ,ఆగస్ట్,23:ప్రజాజ్యోతి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది





శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.. వారు మాట్లాడుతూ ఆదనపు గదుల నిర్మాణానికి దాతలు, కుల పెద్దలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.. రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపు కుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.అదనపు గదుల నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు..

## పేదింటి గృహప్రవేశానికి 'వెలిచాల' కానుక

కరీంనగర్ రూరల్,ఆగస్టు 23 (ప్రజాజ్యోతి ) ఇందిరమ్మ ఇల్లు పూర్తిచేసుకుని గృహప్రవేశం చేసుకునే కుటుంబాలకు తనవంతు





సహాయంగా ఇండక్షన్ స్టవ్ లేదా బోళ్ళ సెట్ అందజేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని చామనపల్లి గ్రామం నుంచి ప్రారంభించారు.చామనపల్లిలో పల్లె జగదీష్–శిరీష దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన రాజేందర్‌రావు వారికి ఇండక్షన్ స్టవ్, బోళ్ళ సెట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. అనంతరం పద్మశాలీ, గౌడ సంఘాల సన్మాన కార్యక్రమాల్లో పాల్గొని సంఘ భవనాల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇరుకుల్లలో విజయలక్ష్మి–రామ్‌రెడ్డి దంపతుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి, నెలలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు, సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపులకు బెల్టు పడేదెప్పుడు ?

- అధికారుల నిఘా కరువు.. గ్రామాల్లో యథేచ్ఛగా మద్యం విక్రయాలు,
- నిషేధం ప్రకటనలకే పరిమితం.. మహిళల్లో పెరుగుతున్న ఆగ్రహం,
- అధికారులు నిరంతర తనిఖీలు చేపట్టి, బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతున్న స్థానికులు,

ఎండపల్లి, ఆగస్టు 23, ప్రజా జ్యోతి, మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్‌షాపుల జోరు కొనసాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్ట్‌షాపులను అరికడతామని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో పెద్దగా మార్పు కనిపించడం లేదని మండలంలోని కొన్ని గ్రామాల్లో గ్రామస్తులు ముఖ్యంగా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిషేధం ప్రకటించిన కొద్దిరోజులకే కొన్ని ప్రాంతాల్లో తిరిగి మద్యం విక్రయాలు,ప్రారంభమవుతున్నాయని ఆరోపిస్తున్నారు.

### అనధికార విక్రయ కేంద్రాలు

అధికారిక మద్యం దుకాణాలకు అనుబంధంగా అనధికారిక విక్రయ కేంద్రాలు ఏర్పడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని ఇళ్ల వద్ద, కిరాణా దుకాణాల పరిసరాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో మద్యం వినియోగం పెరుగుతోందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### కుటుంబాలపై ఆర్థిక భారం

రోజువారీ కూలీ పనులు చేసుకునే కుటుంబాలపై బెల్ట్‌షాపుల ప్రభావం తీవ్రంగా ఉంటోందని మహిళలు అంటున్నారు. సంపాదించిన డబ్బులో కొంత భాగం మద్యానికి ఖర్చవుతుండటంతో పిల్లల చదువులు, ఇంటి ఖర్చులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. మద్యం మత్తులో కుటుంబ కలహాలు, గొడవలు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు.

### ప్రకటనలు కాదు.. చర్యలు కావాలి

కొన్ని గ్రామాల్లో బెల్ట్‌షాపులను అరికడతామని సర్పంచులు ప్రకటించినా, ఆ నిర్ణయాలు ఆచరణలో కనిపించడం లేదని గ్రామస్థులు అంటున్నారు. కొన్నిచోట్ల కొద్దిరోజులు విక్రయాలు నిలిచిపోయినా తిరిగి,ప్రారంభమవుతున్నాయని ,దీంతో బెల్ట్‌షాపుల నిషేధం కేవలం ప్రకటనలకే పరిమితమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### నిరంతర నిఘా అవసరం

అక్రమంగా మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, బెల్ట్‌షాపులపై వస్తున్న ఆరోపణలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని , ఒక్కసారి దాడులు నిర్వహించి వదిలేయకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, గ్రామీణ కుటుంబాలపై పడుతున్న సామాజిక, ఆర్థిక ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని బెల్ట్‌షాపుల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు,




## విశాల్‌కు అండగా.. విశ్వశాంతి కుటుంబం

: పాఠశాల యాజమాన్యం, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల సాయం

రాయికల్,ఆగస్టు 23 (ప్రజా జ్యోతి) కూలీ పనికి వెళ్లిన ఓ యువకుడిపై ప్రమాదవశాత్తు గోడ కూలి పడటంతో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఘటన రాయికల్‌లో చోటుచేసుకుంది. పట్టణంలోని ఒడ్డెర కాలనీకి చెందిన శామిల్, రాధ దంపతుల ఏకైక కుమారుడు తేళ్ల విశాల్ గత ఏడాది విశ్వశాంతి పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశాడు. దినసరి కూలీ అయిన తండ్రికి తోడుగా విశాల్ కూడా పనులకు వెళ్తుండేవాడు. గత సోమవారం పనిలో ఉండగా ప్రమాదవశాత్తు గోడ విశాల్‌పై కూలిపడటంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే అతడిని కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్సకు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.విషయం తెలుసుకున్న విశ్వశాంతి పాఠశాల యాజమాన్యం మానవతా దృక్పథంతో స్పందించింది. పాఠశాల నిర్వాహకులు మచ్చ గంగాధర్, లలిత, విశాల్ వైద్య ఖర్చుల కోసం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే 2000–01 బ్యాచ్‌కు చెందిన పూర్వ



విద్యార్థులు రూ.12 వేలు, ప్రస్తుత విద్యా సంవత్సరంలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు రూ.10 వేలు సేకరించి పాఠశాల యాజమాన్యం సమక్షంలో విశాల్ కుటుంబ సభ్యులకు అందజేశారు.నిరుపేద కుటుంబానికి చెందిన విశాల్ తల్లిదండ్రులు కూలీ పనులతోనే జీవనం సాగిస్తున్నారు. భారీ వైద్య ఖర్చులు వారికి పెనుభారంగా మారడంతో కాలనీవాసులు సైతం విశాల్ చికిత్స కోసం విరాళాలు సేకరిస్తూ అండగా నిలుస్తున్నారు. విశాల్ వైద్య చికిత్సకు దాతలు, మానవతా హృదయాలు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని పాఠశాల యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.సహాయం చేయదలచిన వారు: 8008192221 నంబర్‌కు ఫోన్‌పే ద్వారా ఆర్థిక సహాయం అందించవచ్చు.

## ఎండపల్లి ఆర్.ఎం.పి , పి ఎం పి సంఘం అధ్యక్షుడిగా మల్లేష్‌గౌడ్,

24 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం

ఎండపల్లి, ఆగస్ట్ 23, ప్రజా జ్యోతి జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల ఆర్ ఎం పి పి ఎం పి అసోసియేషన్ నూతన



అధ్యక్షుడిగా గొల్లపెల్లి మల్లేష్‌గౌడ్ ఎన్నికయ్యారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద జిల్లా అసోసియేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈ ఎన్నికలో మొత్తం 50 ఓట్లు పోలవగా..మల్లేష్‌గౌడ్‌కు 37, నస్పూరి మల్లేష్‌కు 13 ఓట్లు వచ్చాయి.దీంతో మల్లేష్‌గౌడ్ 24 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.ప్రధాన కార్యదర్శిగా గాజుల విజయ్, కోశాధికారిగా దాసరి భీమయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ, సంఘానికి సొంత భవనం నిర్మించేందుకు స్థలం సమకూర్చి, భవన నిర్మాణానికి కృషి చేస్తానని,,ఆర్ఎంపీ పీఎంపీ ల ఐక్యతకు పాటుపడతానని పేర్కొన్నారు. తనను ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కాగా మల్లేష్‌గౌడ్ గత పదేళ్లుగా వెల్గటూర్ మండల ఆర్ ఎం పి అసోసియేషన్ అధ్యక్షుడిగా సేవలందించారు.ఇప్పుడు నూతన ఎండపెల్లి మండల ఆర్ ఎం పి ,పి ఎంపీ అసోసియేషన్‌కు తొలి అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల ఆర్.ఎం.పి ,పి.ఎం.పి లు పాల్గొన్నారు,

## ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన గ్రామ పంచాయతీ అధికారులు

తిమ్మాపూర్, ఆగస్టు 23( ప్రజాజ్యోతి ) :- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో ఇంజనీరింగ్ కళాశాల కు ఎదురుగ శునకం చనిపోయి కుళ్ళిపోగా ప్రజాజ్యోతి పేపర్ లొ శనివారం నాటివార్తలొ ప్రచురించగా స్పందించిన గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి ఆదివారం ఉదయం శూనకాన్ని తొలగించారు.ఈ సందర్బంగా ప్రజలు గ్రామ పంచాయతీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాజ్యోతి పేపర్ ప్రజల పక్షాన సమస్యలు తెలియజేస్తుందని హర్షం వ్యక్తం చేశారు.


ప్రజాజ్యోతి

23 Aug 2026 - Page 7

కుళ్ళిపోయి దుర్వాసనతో శునకం

- పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు

తిమ్మాపూర్,ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :-



## మిలాద్-ఉన్-నబీ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

హాజరైన బిఆర్ఎస్ నేత చిరుమల్ల రాకేష్

పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 23 ప్రజా జ్యోతి: మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్స్‌లో పెద్దపల్లి మర్కజీ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీఎస్‌టీఎస్) మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని అభినందించారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి మర్కజీ మిలాద్ కమిటీ




అధ్యక్షుడు డి. రఫీయుల్లాఖాన్, కార్యదర్శి సయ్యద్ సల్లాఉద్దీన్, కౌన్సిలర్లు అష్రాఫ్, అబ్బా ఖాన్, సయ్యద్ మస్రత్, డా. అజీజ్, బాబు, కన్నె శివ, ఫణిందర్, కె. అశోక్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి గృహప్రవేశానికి 'వెలిచాల' కానుక

కరీంనగర్ రూరల్,ఆగస్టు23 (ప్రజాజ్యోతి ) ఇందిరమ్మ ఇల్లు పూర్తిచేసుకుని గృహప్రవేశం చేసుకునే కుటుంబాలకు తనవంతు సహాయంగా ఇండక్షన్ స్టవ్ లేదా బోళ్ళ సెట్ అందజేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని చామనపల్లి గ్రామం నుంచి ప్రారంభించారు.చామనపల్లిలో పల్లె జగదీష్–శిరీష దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన రాజేందర్‌రావు వారికి ఇండక్షన్ స్టవ్, బోళ్ళ సెట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. అనంతరం పద్మశాలీ, గౌడ సంఘాల సన్మాన కార్యక్రమాల్లో పాల్గొని సంఘ భవనాల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇరుకుల్లలో విజయలక్ష్మి–రామ్‌రెడ్డి దంపతుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి, నెలలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు, సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## సింగపూర్ పర్యటనకు రచ్చపల్లి ఉపాధ్యాయుడు ఎంపిక

ధర్మారం, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'ఎక్స్‌ప్లోరర్ విజిట్' కార్యక్రమం ద్వారా సింగపూర్ పర్యటనకు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు శ్రీ సముద్రాల వంశీ మోహనాచార్యులు ఎంపికయ్యారు.కార్యక్రమం తొలి విడతలో భాగంగా సింగపూర్ పర్యటనకు రాష్ట్రవ్యాప్తంగా 29 మంది ఉపాధ్యాయులను ఎంపిక




చేయగా,విద్యాశాఖ కార్యదర్శి నవీన్ నికోలస్ వారి జాబితాను విడుదల చేశారు. గ్లోబల్ బోధనా పద్ధతులను అధ్యయనం చేసేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రాత పరీక్ష, డెమో క్లాస్,ఇంటర్వ్యూ నిర్వహించి అర్హులను ఎంపిక చేశారు.ఈ ఎంపికలో పెద్దపల్లి జిల్లా నుంచి ఏకైక సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ధర్మారం మండలం రచ్చపల్లి ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు శ్రీ సముద్రాల వంశీ మోహనాచార్యులు ఎంపిక కావడం విశేషం. రచ్చపల్లి పాఠశాలలో అనేక వినూత్న విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన ఉపాధ్యాయుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారు.సెప్టెంబర్ 12 నుంచి 19వ తేదీ వరకు ఎనిమిది రోజుల పాటు జరిగే పర్యటనలో సింగపూర్ విద్యా విధానాలు,ఆధునిక బోధనా పద్ధతులు,విద్యార్థుల అభ్యసన విధానాలపై ఉపాధ్యాయులు అధ్యయనం చేయనున్నారు.అనంతరం అక్కడ నేర్చుకున్న నూతన విధానాలను తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసేందుకు కృషి చేయనున్నారు.వంశీ మోహనాచార్యుల ఎంపికపై మండల ఉపాధ్యాయులు, రచ్చపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, వద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## జాతీయస్థాయి కళాకారుడికి డప్పు నృత్య కళా పురస్కారం

సుల్తానాబాద్: ఆగస్టు 23( ప్రజా జ్యోతి) ప్రపంచ జానపద కళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని లోని కృషి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో భూపతిపూర్ గ్రామానికి



చెందిన డప్పు కళా బృందం సభ్యుడు, జాతీయస్థాయి కళాకారుడు కనకం శంకరయ్యకు డప్పు నృత్య కళా పురస్కారం అందజేశారు. అకాడమీ సభ్యులు కనకం రమణయ్య, కాశిపాక రాజమౌళి తదితరులు శంకరయ్యను శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు అకాడమీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కవంపల్లి వెంకటస్వామి, జంగం ఆంజనేయులు, వడ్లూరి శ్రీనివాస్, రాయల రాములు, రాయల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండా.దేవయ్యఆధ్వర్యంలో మున్నూరు కాపు సత్రం లో శివకళ్యాణం

వేములవాడ,ఆగస్టు,23:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణం లోని శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు సత్రం అదనపు గదులుప్రారంభ ఉత్సహం సందర్బంగా మొదటశివ కళ్యాణం జరిగింది. సత్రం వ్యవస్థాపకులు కొండా. దేవయ్య పాలుగొని పూజలు చేశారు. ఈ సందర్భముగా దేవయ్య మాట్లాడుచూ మున్నూరు కాపు ల కొరకు గత 18సంవత్సరలక్రితంఒకయజ్ఞం లాగ మొదలుపెట్టినకార్యక్రమం 4 సంవత్సరం తరువాత



ప్రారంభించుకొని, 14సంవత్సరలు గా కులం కు సేవచేయడం అదృష్టం గా భావించి నేడు దాతలు సహాయసహకారాలతో అదనం గదులు నిర్మాణం చేసుకొని మన మున్నూరు కాపు ముద్దు బిడ్డా మన ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది. శ్రీనివాస్ చే ప్రారంభించు కోవడం మన కులం కు గర్వం గా బావిస్తున్నాను. కుల బంధవులు గతం నుండి ఎలా సహాయసహకారం లు అందించారో అదేవిదంగా ఎప్పుడు తోడుగా నిలిచి ఆదరించాలని కోరారు.ఈకార్యక్రమంలో, కూరగాయల. కొమురయ్య ,చిలుక. రమేశ్, బొందిల.మహేష్,పొంచెట్టి.శంకర్,ఇప్పపూల. అజయ్, మారం. కు మార్,బొప్ప.బిక్షపతి,గోలి.తిరుపతి,సారా.శ్రీనివాస్,చింత పంటి.లక్ష్మిరాజం,సాసాల.రాజారామ్,వెలిచాల. మల్లేశం, సోమినేని. బాలు, బొప్ప. శ్రీనివాస్, కుల బంధవులు,మహిళామణులు తదితరులు పాలుగోన్నారు

# బోనమెత్తిన పల్లెలు

**నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రజా జ్యోతి:** మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం బోనమెత్తారు. ముత్యాలమ్మ తల్లి పండగ ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పు





వాయిద్యాలతో, కోలాటం, నృత్యాలతో సందడి చేశారు. బోనాలను ఎత్తుకుని ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారికి బోనాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పలు గ్రామాలలో కుటుంబ సభ్యులతో పాటు, బంధువులు రాకతో సందడి వాతావరణం నెలకొంది. వర్షాలు సమృద్ధిగా పడాలని... పాడి పంటలతో ప్రజలు సంతోషంగా ఉండాలని కొత్తకొత్తూరు గ్రామంలో బొడ్రాయి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలతో గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 20 వేల కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉంటే 7 వేలకే నోటిఫికేషనా

★ ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలి ★ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్

**నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో సుమారు 20 వేల కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 7 వేల పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ అన్నారు. ఖాళీగా ఉన్న అన్ని కానిస్టేబుల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రము లోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. వేలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో భర్తీ చేయకుండా పరిమిత సంఖ్యలో పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్లు ఇవ్వడం వల్ల



నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 9 వేల మంది ఉద్యోగ విరమణ పొందుతున్నప్పటికీ, ఆ స్థానాల్లో కొత్త నియామకాలు చేపట్టడం లేదని విమర్శించారు. ఖాళీ పోస్టులన్నింటినీ గుర్తించి, ఒకేసారి నియామక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం యువత లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ, నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల నిరుద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆయన విమర్శించారు. కేంద్రంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీ అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. యువత, నిరుద్యోగుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, కోశాధికారి బాలిన కృష్ణంరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మూడు శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురంలో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మకు బోనాలు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారి కి బోనాల వేడుకలు ఆదివారం గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నుండి ముత్యాలమ్మ అమ్మవారికి ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పట్టు వస్త్రములు గాజులు పూలు పండ్లు ప్రసాదములు తీసుకుని వచ్చి సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామం పాడిపంటలతో వర్ధిల్లాలని గ్రామస్తులంతా





ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి ఖమ్మం ఏఎన్నార్ గ్రానైట్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు వేడుకల్లో పాల్గొని అమ్మవారికి బోనాలు,పట్టు వస్త్రములు, ప్రసాదములు సమర్పించారు. గ్రామం అంతా ఆడబిడ్డలతో ముత్యాలమ్మ ఆలయం పండుగ వాతావరణం నెలకొంది. గ్రామం అంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లికి పసుపు-కుంకుమ, పూలు,పండ్లు,గారెలు సమర్పించారు. గత మూడు రోజుల నుండి గ్రామస్తులు ప్రతి ఇంటి నుండి ముత్యాలమ్మకు జలబిందెలతో జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతులు ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు బాగా కురవాలని, గ్రామం అంతా సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,రైతులు సంతోషంగా ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో వెల్లి విరియాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు శీలం సిద్ధారెడ్డి

★ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి





**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాంతానికి చెందిన శీలం సిద్ధారెడ్డి ప్రజా సేవలో సుదీర్ఘకాలం కొనసాగరని ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర మంత్రిగా పనిచేసిన తొలి నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందనీ నిజాం వ్యతిరేక పోరాట సమయంలో ఎర్రుపాలెం మండలంలోని గోసవీడు క్యాంపులో ఉద్యమకారులకు శిక్షణ అందించడంలో శీలం సిద్ధారెడ్డి కీలక పాత్ర పోషించినట్లు స్థానిక చారిత్రక సమాచారం పేర్కొంటోంది. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన ఆయన అనంతరం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల నాయకుడిగా ఎదిగారు. 1967లో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన శీలం సిద్ధారెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన తొలి మంత్రిగా చరిత్రలో నిలిచారు. ఆయన 1960 నుంచి 1970 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. తర్వాత మధిర నియోజకవర్గ రాజకీయాల్లోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. 1983లో మధిర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అధికారిక 1983 ఎన్నికల గణాంకాల్లో శీలం సిద్ధారెడ్డి మధిర ఎమ్మెల్యేగా నమోదయ్యారు. ఎమ్మెల్యేగా పనిచేసిన అనంతరం శాసనమండలి సభ్యుడిగా ఎన్నికై, కాసు బ్రహ్మానందరెడ్డి, పీవీ నరసింహారావు మంత్రివర్గాల్లో మంత్రిగా సేవలందించారు అని మధిర నియోజకవర్గ చరిత్రపై ప్రచురితమైన సమాచారం పేర్కొంటోంది. ప్రత్యేకంగా నీటిపారుదల శాఖ మంత్రిగా శీలం సిద్ధారెడ్డి పనిచేసినట్లు పలు వార్తా కథనాలు పేర్కొంటున్నాయి. మధిరకు చెందిన నాయకుడిగా రాష్ట్రస్థాయిలో మంత్రి పదవిని చేపట్టడం ఆ ప్రాంతానికి అప్పట్లో అరుదైన గౌరవంగా నిలిచింది. శీలం సిద్ధారెడ్డి రాజకీయ జీవితం కేవలం పదవులకే పరిమితం కాలేదు. పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని మాజీ మంత్రులు, రాజకీయ ప్రముఖులు ఆయన వర్ధంతి సందర్భంగా సుధాకర్ రెడ్డి ఆయనను గుర్తుచేసుకున్నారు. 2011 డిసెంబరు 26న శీలం సిద్ధారెడ్డి కన్నుమూశారు. ప్రజా సేవ, కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధత, రాజకీయాల్లో క్రమశిక్షణతో ఆయన సాగించిన ప్రస్థానం మధిర, ఖమ్మం జిల్లా రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోయింది. మధిర రాజకీయ చరిత్రను ప్రస్తావించిన ప్రతిసారి గుర్తుకొచ్చే పేర్లలో శీలం సిద్ధారెడ్డి ఒకరు. ప్రజా సేవకు అంకితమైన ఆయన రాజకీయ ప్రస్థానం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు గ్రామ సర్పంచ్ బలుసుపాటి జయరాజు ఉప సర్పంచ్ వేమిరెడ్డి రామిరెడ్డి ప్రముఖ లాయర్ శీలం చెన్నారెడ్డి, వాసంశెట్టి కోటేశ్వరరావు, పత్తేపురపు సంగయ్య, షేక్ జాకీర్ హుస్సేన్,అనుమోల కృష్ణారావు గుటేటి బాబురావు, దేవరకొండా రాజీవ్ గాంధీ, ఉపసర్పంచు వేమిరెడ్డి రామిరెడ్డి, సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, కుడుముల వెంకటరామిరెడ్డి, యన్నం సత్యనారాయణ రెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ బొగ్గుల వీరారెడ్డి, ఎదురు కృష్ణరెడ్డి, బొగ్గుల రాంచంద్రారెడ్డి, గొట్టేముక్కుల సత్యనారాయన రెడ్డి, చెట్టుపల్లి సరోజినీ, ఖమ్మంపాటి లక్ష్మణరావు,వేమిరెడ్డి విజయరెడ్డి,వీసం సంతోష్, పొట్టేటి రవి, కర్నాటి మాధవరెడ్డి, దండమూరి రవి, కురిచేపల్లి శరభలింగం కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

★ జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 23 ,(ప్రజాజ్యోతి )** నేడు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వ హించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు కావున



సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలి

★ జీవో 97ను రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి

**అశ్వాపురం, ఆగస్టు 23: ప్రజాజ్యోతి** తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యను 'శక్తి'లో విలీనం చేసే అంశంపై ప్రభుత్వం పునరాలోచించాలని మాల జన సమితి పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు చెట్టి సురేష్ కోరారు. పాలిటెక్నిక్ విద్య ద్వారా విద్యార్థులు తక్కువ సమయంలో సాంకేతిక నైపుణ్యాలు పొందడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నారని తెలిపారు. డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో రెండో సంవత్సరంలో నేరుగా ప్రవేశం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యను విలీనం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున ప్రభుత్వం నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీవో 97ను రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా కొనసాగించాలని చెట్టి సురేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేకల భాస్కర్, కరకపల్లి డేవిడ్, ధ్రువకుమార్, చెట్టి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




# ఏఎన్ఎంకు మహిళల ఘన సన్మానం

**చర్ల , ఆగస్టు 23 :(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలోని ఆర్.కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని దానవాయిపేట పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌లో విధులు నిర్వహించిన ఏఎన్ఎం కొమరం గాధెమ్మ (గాయత్రి) సిస్టర్‌కు గ్రామ మహిళలు ఆదివారం ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. చాలా సంవత్సరాలుగా దానవాయిపేట సబ్‌సెంటర్‌లో విధులు నిర్వహిస్తూ గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు విశేష ఆరోగ్య సేవలు అందించిన గాధెమ్మ సిస్టర్ ఇటీవల బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆదివారం దానవాయిపేట





సబ్‌సెంటర్‌లో వార్డ్ సభ్యురాలు కణితి రజిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ మహిళలు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యురాలు కణితి రజిని మాట్లాడుతూ, గాధెమ్మ సిస్టర్ గ్రామానికి కేవలం ఏఎన్ఎం మాత్రమే కాదని, గ్రామ ప్రజల కుటుంబ సభ్యురాలిగా సేవలందించారని అన్నారు. గర్భిణీలను సొంత బిడ్డల్లా చూసుకుంటూ ప్రసవాలు, టీకాలు, ఆరోగ్య సలహాలు తదితర అంశాల్లో ఎల్లప్పుడూ అండగా నిలిచారని కొనియాడారు. ఆమె బదిలీ గ్రామానికి తీరని లోటని అన్నారు. గ్రామంలో ఎవరికైనా ఆరోగ్య సమస్య తలెత్తితే పగలు, రాత్రి అనే తేడా లేకుండా సేవలందించిన గాధెమ్మ సిస్టర్ సేవలను గ్రామస్తులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ సోయం జానకమ్మ, మహిళా సంఘం సభ్యులు మడకం స్వరూప, కణితి సోనీ, మడకం కవిత, కుంజ భవాని, చింతకాయల సంధ్య, మడకం శిరీష, కారం నాగలక్ష్మి, కణితి పుష్ప, మడవి అనూష, నూపా సుమలత, కారం కావేరి, కారం ఉషారాణి, కారం శ్యామల, మల్లం సమ్మక్క, మడకం పెద్ద సమ్మక్క, చిన్న గొర్ల కృష్ణవేణి, శిరీష, మట్ట మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ళపల్లి-అనిశెట్టిపల్లి

# డబుల్ రోడ్డుకు రూ.98.80 కోట్ల మంజూరు

★ మంత్రి పొంగులేటికి, ఎమ్మెల్యే పాయంకు పాలాభిషేకం

**ఆళ్ళపల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)** ఆళ్ళపల్లి నుంచి అనిశెట్టిపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.98.80 కోట్లు మంజూరు కావడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు ఇందు కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో ఆళ్ళపల్లి--అనిశెట్టిపల్లి డబుల్ రోడ్డు మంజూరు కావడం ఆనందదాయకమన్నారు. ఆళ్ళపల్లి నుంచి కిన్నెరసాని వంతెన వరకు రూ.30.21 కోట్లు, కిన్నెరసాని వంతెన నుంచి అనిశెట్టిపల్లి వరకు రూ.68.67 కోట్లతో మొత్తం రూ.98.80 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మండలంలో పలు అంతర్గత రహదారుల నిర్మాణాలు పూర్తయ్యాయని, ఆళ్ళపల్లి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.35 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం, రూ.38 లక్షలతో ఐసీడీఎస్ భవన నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. అనంతరం ఆళ్ళపల్లి బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నులకతాటి శ్రీను, వాసం సుష్మిత, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, మగలబోయిన సతీష్, వీరభద్రాచారి, లాలు, వాసు శ్రీకాంత్, మహమ్మద్ అతహర్, ముత్తిలింగం, భరత్, నాగేశ్వరరావు, ప్రశాంత్, మల్లరాజు సాయి, మంగ, పర్వీన్, సునీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్యాసింజర్ రైలు దీక్షకు ఆర్యవైశ్యుల సంఘీభావం





**ఇల్లందు, ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి)** ఇల్లందు ప్రాంత ప్రజల చిరకాల డిమాండ్ అయిన ప్యాసింజర్ రైలును తక్షణమే పునరుద్ధరించాలనే డిమాండ్‌తో మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, రజక సంఘం రాష్ట్ర నాయకుడు కంచర్ల శ్రీనివాస్ రిలే నిరాహార దీక్షకు ఆదివారం ఆర్యవైశ్యులు సంఘీభావం తెలిపారు. వాసవి క్లబ్, వనిత క్రౌన్ ఆధ్వర్యంలో ఇల్లందు ఆర్యవైశ్యులు ర్యాలీగా తరలివచ్చి, ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ కోరుతూ కేంద్ర రైల్వే మంత్రివర్యులకు, సంబంధిత రైల్వే ఉన్నతాధికారులకు అందజేయాల్సిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ ఇల్లందు బొగ్గుకు పుట్టినిల్లు అని, ఈ ప్రాంతంలో వేలాది కార్మిక కుటుంబాలు నివసిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల రాకపోకలకు ప్యాసింజర్ రైలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. రైలు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రయాణ భారం కూడా పెరిగిందని, ఇల్లందు ప్రజల సమస్యను కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పని ఏదైనా, ప్రజా ప్రయోజనం కోసం జరిగే పోరాటం ఏదైనా ఆర్యవైశ్యులు ముందుండి మద్దతు ఇవ్వడం తమ బాధ్యతగా భావిస్తారని స్పష్టం చేశారు. ఒక్క పిలుపుతో పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యతను చాటిన ప్రతి ఒక్క ఆర్యవైశ్య పెద్దకు, యువతకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వనిత క్రౌన్ అధ్యక్షులు కటకం సత్యేంద్ర కుమార్, కటకం అలేఖ్య, ప్రధాన కార్యదర్శి తీర్థాల నాగరాజు, కోశాధికారి బోనగిరి రమేష్, ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్ కుమార్, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ బోనగిరి రవి కిరణ్, వాసవి క్లబ్ ఆఫీసర్స్ చిదిరాల లింగయ్య, అర్వపల్లి రాధాకృష్ణ, జొన్నల ఉపేందర్ నాద్ గుప్తా, చంద్రుపట్ల రోషయ్య, యెలుగురి మధుబాబు, సైఫా రాజశేఖర్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు పల్లెర్ల చంద్రశేఖర్, తాటిపల్లి సుబ్బారావు, పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ, ఇల్లందు ఆర్యవైశ్యులు గౌరిశెట్టి కృష్ణ, గ్రందె సురేష్, దొడ్డా రాజు, ఓబిలిశెట్టి వెంకటేశ్వర్లు, రాయపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య శ్రీలోకి అదనపు చికిత్సలు!

మొదటిపేజీ తరువాయి..

సమయంలో తెలంగాణ ప్రభుత్వ తీసుకొచ్చిన 'ఆరోగ్యశ్రీ' పథకం నిరుపేదలకు కొండంత అండగా, జీవనదాయినిగా నిలుస్తోంది. గతంలో కుటుంబానికి చికిత్స పరిమితి రూ. 5 లక్షల వరకు మాత్రమే ఉండేది. దీనివల్ల పెద్ద ఆపరేషన్లకు రోగులు సొంత డబ్బులు వెచ్చించాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆ పరిమితిని ప్రభుత్వం రూ.10 లక్షలకు పెంచడంతో బాధితులకు ఆర్థిక భయం తొలగిపోయింది. గుండె మార్పిడి, క్యాన్సర్ రేడియేషన్, కిడ్నీ మార్పిడి వంటి ప్రధాన శస్త్రచికిత్సలతో సహా దాదాపు 1,835 రకాల



చికిత్సలు ఉచిత పరిధిలోకి వచ్చాయి. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న రోగి ఆసుపత్రిలో చేరిన క్షణం నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సేవల నిరంతరాయానికి, నెట్‌వర్క్ ఆసుపత్రుల బకాయిల చెల్లింపులకు వైద్యారోగ్య శాఖ దాదాపు ₹400 కోట్లకు పైగా నిధులను విడుదల చేసింది. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వందలాది ప్రైవేట్, కార్పొరేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ కౌంటర్లు నిరంతరం సేవలందిస్తున్నాయి. నిధుల విడుదలను క్రమబద్ధీకరించడంతో ప్రైవేట్ ఆసుపత్రులు సైతం ఉత్సాహంగా బాధితులకు తక్షణ వైద్యం అందిస్తున్నాయి. పేదరికంతో వైద్యాన్ని వాయిదా వేసుకునే రోజులకు చరమగీతం పాడుతూ, ఆరోగ్య తెలంగాణ దిశగా ఈ పథకం బలమైన పునాదిగా మారుతోంది.ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించడం లేదంటూ మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన విమర్శలపై ఆరోగ్యశ్రీ సీఈవో స్పందించారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. గతంలో కంటే ఇప్పుడు మరిన్ని వ్యాధులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చి పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని ఆయన వెల్లడించారు.

# ఇరాన్‌లో భారీ గ్యాస్ నిక్షేపాలు..

మొదటిపేజీ తరువాయి..

ఉన్నట్లు గుర్తించినట్లు ఇరాన్ చమురు మంత్రి మొహ్సెన్ పక్నెజాద్ వెల్లడించారు. ఈ చమురు నిక్షేపాలను వాణిజ్యపరంగా వినియోగించుకోవడం ఇరాన్‌కు అంత సులభం కాదని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక సహజ వాయువు నిల్వలు కలిగిన దేశాల్లో ఇరాన్ ఒకటిగా కొనసాగుతోంది. అయితే.. దేశీయంగా గ్యాస్ వినియోగం అధికంగా ఉండటంతో పాటు పాతబడిన మౌలిక వసతులు, విదేశీ పెట్టుబడులపై ఆంక్షలు, ఆధునిక టెక్నాలజీ వంటి సమస్యలు ఇరాన్ ఇంధన రంగాన్ని తీవ్రంగా వేధిస్తున్నాయి. తాజాగా గుర్తించిన నిక్షేపం ఈ పరిస్థితుల్లో ఇరాన్‌కు దీర్ఘకాలికంగా కీలకంగా మారే అవకాశం ఉంది. అయితే.. ఆ గ్యాస్‌ను వెలికితీసి మార్కెట్‌కు తీసుకురావడానికి భారీ పెట్టుబడులు, ఆధునిక డ్రిల్లింగ్ టెక్నాలజీ కావాల్సి ఉంటుంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో అంతర్జాతీయ సంస్థల నుంచి పెట్టుబడులు, టెక్నికల్ సహకారం పొందడం ప్రస్తుతం ఇరాన్‌కు సవాలుగా మారింది. తాజా ప్రకటనకు ముందు గతేడాది అక్టోబర్‌లో దక్షిణ ఇరాన్‌లోని పజాన్ గ్యాస్ ఫీల్డ్‌లో 10 ట్రిలియన్ క్యూబిక్ ఫీట్ల గ్యాస్.. కనీసం 200 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు ఉన్నట్లు ఇరాన్ ప్రకటించింది. అందులో సుమారు 7 ట్రిలియన్ క్యూబిక్ ఫీట్ల గ్యాస్‌ను వెలికితీయగలమని అంచనా వేసింది. అక్కడ ఉత్పత్తి ప్రారంభించేందుకు దాదాపు 40 నెలలు పట్టవచ్చు అప్పట్లోనే ఇరాన్ అధికారులు తెలిపారు. ఇరాన్ ప్రస్తుతం తన గ్యాస్ అవసరాల్లో ప్రధానంగా ఖతార్‌తో పంచుకుంటున్న



సౌత్ పార్స్ గ్యాస్ ఫీల్డ్‌పై ఆధారపడుతోంది. యుద్ధ పరిస్థితుల్లో ఈ కీలక ఇంధన మౌలిక వసతులపై దాడులు జరగడం ఆ దేశ ఇంధన రంగంపై మరింత ఒత్తిడిని పెంచింది. మరోవైపు.. ఇరాన్ చమురు ఎగుమతులపై అమెరికా ఆంక్షలు మరింత కఠినంగా మారడంతో దేశానికి విదేశీ మారకద్రవ్య ఆదాయంపై ప్రభావం పడుతోంది. 2026 మార్చి నుంచి జూలై మధ్య చమురు విక్రయాల ద్వారా వచ్చిన 7.5 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య ఆదాయాన్ని ఇరాన్ కేంద్ర బ్యాంకుకు బదిలీ చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 50 శాతం అధికమని తెలిపింది. అయితే జూలై 13వ తేదీన అమెరికా ఇరాన్ పోర్టులు, షిప్పింగ్‌పై ఆంక్షలను తిరిగి అమలు చేయడంతో చమురు ఎగుమతులపై ఒత్తిడి పెరిగింది. ముఖ్యంగా ఇరాన్ చమురు ఎగుమతులకు కీలకమైన హార్ముజ్ జలసంధి పరిస్థితులు అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై ప్రభావం చూపే స్థాయిలో ఉన్నాయి. ఇరాన్‌కు భారీగా చమురు, సహజ వాయువు నిల్వలు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో ఉత్పత్తిలోకి తీసుకురావడం ప్రధాన సవాలుగా మారింది. యుద్ధం, అమెరికా ఆంక్షలు, పెట్టుబడుల కొరత, సాంకేతిక పరిమితులు ఇరాన్ సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. తాజాగా బయటపడిన 7.5 ట్రిలియన్ క్యూబిక్ ఫీట్ల గ్యాస్ నిక్షేపం ఇరాన్ ఇంధన భవిష్యత్తుకు భారీ అవకాశాన్ని అందించినప్పటికీ.. దాన్ని వాణిజ్యపరంగా వినియోగించుకోవడానికి అవసరమైన పెట్టుబడులు, టెక్నాలజీ, సురక్షిత ఎగుమతి మార్గాలను సమకూర్చుకోవడమే ఇప్పుడు ఇరాన్ ముందున్న అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది.

# జోగు సంగీత కేసులో న్యాయం కోసం నవోదయ సిద్దార్థ పోరాటం

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:ఆగస్టు 23: కంగ్టి మండలం దెగుల్‌వాడి గ్రామానికి చెందిన జోగు సంగీత హత్య కేసులో బాధిత కుటుంబానికి న్యాయం



జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ నవోదయ సిద్దార్థ స్పష్టం చేశారు. ఈ కేసును మానవ హక్కుల కోణంలో తీవ్రంగా పరిగణిస్తున్న ఆయన, బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జోగు సంగీత మృతి ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఘటనకు దారితీసిన పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు. కేసులో వాస్తవాలు పూర్తిగా వెలుగులోకి రావడంతో పాటు, బాధిత కుటుంబానికి చట్టపరమైన న్యాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

**న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదు:**

బాధిత కుటుంబానికి న్యాయం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని నవోదయ సిద్దార్థ పేర్కొంటున్నారు. కేసు దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అన్ని కోణాల్లో విచారణ జరిపించాలని, నిందితులు ఎవరైనా చట్టం ముందు సమానులేనని ఆయన స్పష్టం చేస్తున్నారు. అవసరమైతే ఉన్నతాధికారులను కలిసి కేసు పురోగతిపై వివరాలు కోరడంతో పాటు, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చట్టపరమైన మార్గాల్లో పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్:**

జోగు సంగీత కేసులో పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, వర్తించే చట్టాల ప్రకారం కేసు నమోదు చేయాలని నవోదయ సిద్దార్థ డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని నిబంధనలు వర్తిస్తే వాటిని అమలు చేయాలని కోరుతున్నారు. బాధిత కుటుంబానికి రక్షణ, న్యాయ సహాయం, ప్రభుత్వ పరంగా లభించాల్సిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కూడా ఆయన కోరుతున్నారు.

**మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యం:**

ఒక కుటుంబానికి న్యాయం చేయడం మాత్రమే





కాకుండా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యవస్థలు బాధ్యతాయుతంగా పనిచేసేలా చేయడమే తమ లక్ష్యమని నవోదయ సిద్దార్థ పేర్కొంటున్నారు. జోగు సంగీత కేసును చివరి వరకు న్యాయపరంగా అనుసరిస్తామని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

**ఆగస్టు 2న దెగులవాడి గ్రామ సందర్శన.. బాధిత కుటుంబానికి పరామర్శ :**

జోగు సంగీత హత్య ఘటనపై సమాచారం అందుకున్న అనంతరం ఆగస్టు 2న నవోదయ సిద్దార్థ దెగులవాడి గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి తరఫున న్యాయం కోసం పోరాడుతామని హామీ ఇచ్చారు. అనంతరం ఘటనకు సంబంధించిన విషయాలను తెలుసుకుని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కంగ్టి ఎస్సైకి ఫిర్యాదు చేశారు. కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

**ఆగస్టు 21న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతి:**

కేసులో మరింత ఉన్నతస్థాయి జోక్యం అవసరమని భావించిన నవోదయ సిద్దార్థ ఆగస్టు 21న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జోగు సంగీత కేసును సమగ్రంగా పరిశీలించి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కేసులో పరిస్థితులను చట్టపరంగా పరిశీలించి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని నిబంధనలు వర్తిస్తే వాటి ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి రక్షణ, న్యాయ సహాయం, ప్రభుత్వ పరంగా లభించాల్సిన ప్రయోజనాలు అందేలా చూడాలని కమిషన్‌ను కోరారు.

**ఆగస్టు 22న సంగారెడ్డి ఎస్పీకి వినతిపత్రం:**

తదుపరి చర్యల్లో భాగంగా ఆగస్టు 22న సంగారెడ్డి జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు. జోగు సంగీత కేసు దర్యాప్తును వేగవంతం చేసి, వాస్తవాలను పూర్తిస్థాయిలో వెలుగులోకి తీసుకురావాలని కోరారు. కేసులో ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి, నేరానికి బాధ్యులైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి అవసరమైన రక్షణ కల్పించడంతో పాటు, కేసు పురోగతిపై కుటుంబ సభ్యులకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## అక్రమ వెంచర్లు కనిపించవా..

# అధికారుల కళ్లు మూశాయా?

### మన్నాన్పల్లి లో115 ఎకరాల్లో భారీ ప్రహరీ గోడ నిర్మాణ పనులు.. చర్యలు ఎప్పుడు?

### మల్కాపూర్ 158/ఈ లో అనుమతులు లేకుండా 8 ప్లాట్ల నిర్మాణాలు

### కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ నిర్మాణ పనులు.

### సంబంధిత పంచాయతీ అధికారులకు ఈ అక్రమాలు కనిపించడం లేవా?

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్, మునిదేవునిపల్లి, మన్నాన్పల్లి గ్రామాల శివార్లలో అనుమతులు లేకుండా వెంచర్లు, నిర్మాణాలు



కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమాలపై గత ఆరు–ఏడు నెలలుగా వరుస కథనాలు వెలువడుతున్నప్పటికీ జిల్లా, మండల, గ్రామస్థాయి పంచాయతీ అధికారులు నామమాత్రపు నోటీసులతోనే కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**మల్కాపూర్ పేరు లేని వెంచర్లో 8 ప్లాట్ల నిర్మాణ పనులు:**

మల్కాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 158/ఈ లో వెంచర్‌కు పేరు లేకుండానే సుమారు 8 ప్లాట్ల నిర్మాణాలు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వెంచర్‌కు సంబంధించిన అనుమతులు, నిబంధనలపై అధికారులు సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ నిర్మాణాలు కొనసాగుతుండటం పట్ల స్థానికులు ప్రశ్నిస్తున్నారు.మునిదేవునిపల్లి గ్రామ పరిధిలోనూ అనేక వెంచర్లలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**మన్నాన్పల్లి లో 115 ఎకరాల్లో భారీ ప్రహరీ గోడ:**

మన్నాన్పల్లి గ్రామ శివారులో లక్ష్మారెడ్డిగూడెం గేటు సమీపంలోని సర్వే నంబర్లు 36, 37, 42, 43, 44, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 80, 81, 82, 83 పరిధిలో సుమారు 115 ఎకరాల భూమిలో నూతనంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ భూమిలో ఎలాంటి పంచాయతీ అనుమతులు లేకుండానే భారీ ప్రహరీ గోడ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. కోట్ల రూపాయల విలువైన భూమిలో ఇంత భారీ స్థాయిలో నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**మూడవ నోటీసు ఇవ్వడానికి. ఆరు నెలలుగా చర్యలు శూన్యం:**

మల్కాపూర్, మునిదేవునిపల్లి గ్రామాల్లోని అక్రమ వెంచర్లు, అనుమతులు లేని నిర్మాణాలపై గత ఆరు–ఏడు నెలలుగా వరుసగా కథనాలు వెలువడుతున్నప్పటికీ అధికారుల తీరు మారడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికే ఒకటో రెండో నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ ఆరు నెలలు గడిచినా ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.





నోటీసులు ఇవ్వడం వరకే అధికారులు పరిమితమవుతున్నారా? అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.

**అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ దృష్టి సారించాలి:**

మన్నాన్పల్లి గ్రామ సమీపంలో అనుమతులు లేకుండా జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భారీ ప్రహరీ గోడ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ వెంచర్లపై వరుసగా ఫిర్యాదులు, వార్తా కథనాలు వెలువడుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే అంశంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. మల్కాపూర్, మునిదేవునిపల్లి, మన్నాన్పల్లి గ్రామాల్లోని వెంచర్లపై సమగ్ర విచారణ జరిపి, అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాలను అడ్డుకోవడంతో పాటు నిర్లక్ష్యం వహించిన అధికారుల పనితీరు పైనా విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

# మరింతగా కలలు కందాం..

మొదటిపేజీ తరువాయి..

ముందుకు సాగుదాం.. అంతరిక్ష పరిశోధనల్లో నూతన సరిహద్దులను దాటుకుంటూ వెళ్దాం" అని ప్రధాని సోషల్ మీడియా వేదికగా స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. గత కొన్నేళ్లుగా అంతరిక్ష సాంకేతికతలో మన దేశం ఎవరికీ తీసిపోని విధంగా దూసుకుపోతోంది.



ఉపగ్రహాల ప్రయోగం నుంచి గ్రహాంతర పరిశోధనల వరకు ఇస్రో వేస్తున్న ప్రతి అడుగు భారతీయులందరికీ గర్వకారణంగా నిలుస్తోంది. యువతరం సైన్స్, టెక్నాలజీ వైపు ఆకర్షితులయ్యేలా చేయడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ చారిత్రక రోజున కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా దేశ పౌరులందరికీ సామాజిక మాధ్యమం ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్–3 దిగిన అపూర్వ ఘట్టాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. మన శాస్త్రవేత్తలు అంతరిక్ష యవనికపై చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు. ఇస్రో శాస్త్రవేత్తల మేధస్సుకు, అంకితభావానికి ఈ రోజు ఒక నిదర్శనమని అమిత్ షా కొనియాడారు. భారత్‌ను అంతరిక్షంలో అగ్రగామిగా నిలపడంలో ఇస్రో బృందం కృషి ఎనలేనిదని ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. చంద్రుడిపై అత్యంత కఠినమైన వాతావరణం ఉండే దక్షిణ ధ్రువ ప్రాంతంలో సేఫ్ ల్యాండింగ్ చేసిన మొట్టమొదటి దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా జాబిల్లి ఉపరితలాన్ని ముద్దాడగా, దాని నుంచి బయటకు వచ్చిన ప్రజ్ఞాన్ రోవర్ అక్కడి మట్టిపై పరిశోధనలు జరిపింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. ఈ ఘనత సాధించిన రోజే భారత ప్రభుత్వం అధికారికంగా 'జాతీయ అంతరిక్ష దినోత్సవం'గా ప్రకటించింది.

# నేటి నుంచి ఓటర్లకు నోటీసులు..

మొదటిపేజీ తరువాయి..

యంత్రాంగం నేటి నుంచి బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి నోటీసులు అందించనున్నారు. నోటీసు ఇచ్చే సమయంలో సంబంధిత ఓటరు ఫొటోను తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. నోటీసు స్లిప్‌లో జారీ చేసిన తేదీ, హాజరు కావాల్సిన సమయం, నోటీసు జారీకి కారణం వంటి వివరాలను పొందుపరుస్తారు. రోజుకు మూడు స్లాట్లను ఏర్పాటు చేసి, ఏ స్లాట్‌లో ఓటరు ఈఆర్వో లేదా ఏఈఆర్వో ఎదుట హాజరు కావాలో ముందుగానే తెలియజేస్తారు. కేటాయించిన రోజున హాజరు కాలేని వారు ఆ తర్వాత ఎన్నికల అధికారులను సంప్రదించి కారణాన్ని వివరిస్తే మరో తేదీకి నోటీసును జనరేట్ చేసే అవకాశం కల్పిస్తున్నారు. అయితే కొత్త తేదీన తప్పనిసరిగా హాజరై, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో రోజుకు సుమారు 200 మంది వరకు హాజరయ్యేలా స్లాట్లను రూపొందిస్తున్నారు. గ్రామీణ జిల్లాల్లో ఇప్పటికే ఈఆర్వోలు, ఏఈఆర్వోలను నియమించగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నోటీసులు అందుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో అదనపు ఏఈఆర్వోలను నియమిస్తున్నారు. వీఐపీలు, ఎన్ఆర్ఐలు, సెలబ్రిటీలకు నోటీసులు వస్తే వారు నేరుగా ఈఆర్వో ఎదుట హాజరు కాకుండానే ప్రత్యామ్నాయ విధానాల్లో ధ్రువపత్రాలను సమర్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, నోటీసు అందినంత మాత్రాన ఓటు తొలగిపోతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్నికల అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిర్ణయించిన తేదీ, సమయంలో అవసరమైన ధ్రువపత్రాలతో హాజరై వివరాలను నిర్ధారించుకోవాలని సూచిస్తున్నారు. అర్హులైన ఓటర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని భరోసా ఇస్తున్నారు. అందుబాటులో ఉన్న ధ్రువపత్రాలతో పరిశీలించి పరిష్కరించాలని ఈఆర్వోలకు సూచనలు ఇచ్చినట్లు సమాచారం. సర్ముసాయిదా జాబితాలో తమ పేరు ఉన్న ఓటర్లు నోటీసు



జాబితాలో ఉన్నారో లేదో ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఆప్షన్‌ను ఎంచుకుని ఫోన్ నంబర్ లేదా ఎపిక్ నంబర్‌తో ఓటీపీ ద్వారా వివరాలను పరిశీలించవచ్చు. నోటీసు జనరేట్ అయి ఉంటే ఓటరు పేరు, ఎపిక్ నంబర్, నియోజకవర్గం, రాష్ట్రం, సమాధానం ఇవ్వాల్సిన తేదీ, పోలింగ్ బూత్ వివరాలు కనిపిస్తాయి. నోటీసులు దశలవారీగా జనరేట్ అవుతున్నందున పేరు కనిపించకపోతే మరో రోజు మళ్లీ పరిశీలించాల్సి ఉంటుంది. ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా తెలంగాణలో 92.87 లక్షల మంది ఓటర్లకు సోమవారం నుంచి దశలవారీగా నోటీసులు అందించనున్నారు. వీరిలో 60.51 లక్షలు అనామలీస్, 32.36 లక్షలు అన్–మ్యాపింగ్ కేటగిరీల్లో ఉన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి నోటీసులు అందించి, వివరాలను యాప్‌లో నమోదు చేస్తారు. నిర్ణీత తేదీ, సమయంలో ఓటర్లు ఈఆర్వో, ఏఈఆర్వో ఎదుట ధ్రువపత్రాలతో హాజరు కావాలి. నోటీసు వచ్చినంత మాత్రాన ఓటు తొలగదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లోనూ నోటీసు వివరాలను ఓటర్లు తెలుసుకోవచ్చు.

# 2035 నాటికి భారత సొంత అంతరిక్ష కేంద్రం

మొదటిపేజీ తరువాయి..

పాల్గొని ప్రసంగించారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన పురోగతిని వివరించారు. 64 ఏళ్ల క్రితం ప్రారంభమైన భారత అంతరిక్ష కార్యక్రమం, ప్రస్తుతం అనేక రంగాల్లో ప్రజలకు నేరుగా ఉపయోగపడే స్థాయికి చేరుకుందని అన్నారు. భారత్ అంతరిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన సమయంలో ప్రధానంగా ఉపగ్రహాలు, ప్రయోగ వాహనాల సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపైనే దృష్టి పెట్టిందని ఇస్రో చీఫ్ తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. భూ పరిశీలన, రిమోట్ సెన్సింగ్, టెలికమ్యూనికేషన్లు, టెలివిజన్ ప్రసారాలు, టెలి–ఎడ్యుకేషన్, విపత్తుల ముందస్తు హెచ్చరికలు, నావిగేషన్, రక్షణ, భద్రత, రియల్‌టైమ్ పర్యవేక్షణ, ట్రాకింగ్ వంటి 50కిపైగా రంగాల్లో అంతరిక్ష ఆధారిత సేవలను భారత్ అందిస్తోందని చెప్పారు. అంతరిక్ష సాంకేతికత సామాన్యుల జీవితాల్లోనూ కీలకంగా మారిందని నారాయణన్ పేర్కొన్నారు. భారతీయ అంతరిక్ష కేంద్రంతో పాటు గగన్‌యాన్ కార్యక్రమం కూడా దేశానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదని నారాయణన్ అన్నారు. మానవులను అంతరిక్షంలోకి పంపే ఈ కార్యక్రమం కోసం ఇస్రో పలు దశల్లో పరీక్షలు, సాంకేతిక అభివృద్ధి చేపడుతోంది. భవిష్యత్తులో భారత్ స్వతంత్రంగా మానవ అంతరిక్ష యాత్రలు చేపట్టే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో గగన్‌యాన్ కీలక పాత్ర పోషించనుంది. దీనికి కొనసాగింపుగా భారతీయ అంతరిక్ష కేంద్రం ఏర్పాటు కానుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967